**ప్రజలకు / పాఠకులకు ముఖ్య విజ్ఞప్తి**

"ప్రజాప్రశ్న" దినపత్రిక పేరు చెప్పుకొని ఎవరైనా డబ్బులు, విరాళాలు, ప్రకటనల పేరుతో నగదు లేదా ఇతర రూపంలో డిమాండ్ చేస్తే దయచేసి నమ్మవద్దు.

అలాంటి వ్యక్తుల వివరాలను వెంటనే మా దృష్టికి తీసుకురండి. ప్రజల ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

- ప్రజాప్రశ్న యాజమాన్యం



PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

RNI : TELTEL/2021/80267

సంపుటి: 6 సంచిక: 77, పేజీలు - 08

సోమవారం, సెప్టెంబర్ 14, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD





# ఇదే 'నా' జర్నలిజం

## - ఈడీ భారీ దాడులపై తెలుగు మీడియా సైలెన్స్ దేనికి.?

- యాజమాన్య పాదాల కింద నలుగుతున్న వైనాలు
- కొండెక్కిన గుండె ధైర్యం.. దమ్మున్నోళ్ళు ఎక్కడ.?
- డబ్బున్నోడు చెప్పిందే వార్తా.? యాజమాన్యం చెప్పిందే నిజమా.?

(తెలుగు జర్నలిజంపై ఈ దశాబ్ది ఉత్తమ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు, 9440000009 అందిస్తున్న సంచలన కథనం)






జర్నలిస్టులు పిరికి వాళ్ళా.? నాటి దుమ్ము , ధైర్యం ఎక్కడికి పోయింది. డబ్బు సంపాదించిన వాడి చేతుల్లో కీలుబొమ్మలు అయ్యారా.? అంతరాత్మ ఎక్కడికి పోయింది.? బట్ నేను..నేనే. నన్ను కొనెటోడు లేడు. పుట్టలేదు. కేసులు 'వెంట్రుక'తో సమానం. నాకు దమ్ము, ధైర్యం ఉంది. అందుకే 'తెలుగు జర్నలిస్టు'ల తరఫున 'నా' కథనం ఇలాగే ఉంటుందర్రా.

### ఏఎంఆర్ పై ఈడీ దాడులు.. తెలుగు మీడియా ఎందుకు మౌనం?:

ఏఎంఆర్ గ్రూప్‌పై ఈడీ దాడులు, రుణాల మోసం ఒ మీడియా సంబంధాలపై సమగ్ర కథనం, ఏఎంఆర్ సంస్థ పై ఈడీ రైడ్స్ కి సంబంధించి తెలుగు దినపత్రికల్లో ఎక్కడా వార్తలు రాయడం లేదని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరావు చేసిన ట్వీట్ చూసి ఆశ్చర్యం వేసింది.

### ఇంత పెద్ద ఇష్యూ జరిగితే.. తెలుగు మీడియాలో ఎందుకు హైలెట్ కాలేదు.?

ఇంత పెద్ద ఇష్యూ జరిగితే ఇది తెలుగు మీడియాలో ఎందుకు హైలెట్ కాలేదు అని స్టడీ చేస్తే ఆ సంస్థ యజమానికి తెలుగు మీడియా సంస్థల యజమానులకు ఉన్న ఆర్థిక సంబంధాలపై సమాచారం తెలిసింది.

### హైదరాబాద్ నుంచి కోల్‌కతా వరకు.. ఏఎంఆర్ పై ఏకకాలంలో ఈడీ సోదాలు:

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఇన్ఫ్రాస్ట్రక్చర్, మైనింగ్ సంస్థ ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్, దాని ప్రమోటర్ అల్లూరు మహేష్ కుమార్ రెడ్డి నివాసాలు, కార్యాలయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దేశవ్యాప్తంగా ఏకకాలంలో విస్తృత సోదాలు నిర్వహించింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్, 2002 కింద హైదరాబాద్ (కమలాపురి కాలనీ/బంజారాహిల్స్ పరిసరాలు), కోల్‌కతా, బెంగళూరు, చెన్నై నగరాల్లోని పలు ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేపట్టారు.

### ఈడీ దాడుల వెనుక ప్రధాన కారణాలు & ఆరోపణలు:

కోల్‌కతాకు చెందిన ఎన్బిఎఫ్సీలు అయిన ఎస్ఆర్ఈఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎస్ఆర్ఈఐ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఈఎఫ్ఎల్) నుంచి ఒడిశాకు చెందిన ఏఆర్ఎస్ఎస్ గ్రూప్, ఏఎంఆర్ గ్రూప్ భారీగా రుణాలు తీసుకున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పొందిన ఈ రుణాలను ప్రాజెక్టుల కోసం కాకుండా ఇతర అనుబంధ సంస్థలకు మళ్లించడం (ఫండ్ డివెర్షన్), 'ఎవర్‌గ్రీనింగ్' పేరిట రౌండ్ ట్రిప్పింగ్ చేయడం, తిరిగి చెల్లించకుండా ఎగవేతకు పాల్పడటం వంటి ఆర్థిక నేరాలపై ఈడీ విచారణ జరుపుతోంది. ఎస్ఆర్ఈఐ క్లెయిమ్‌లలో ఒక్క ఏఆర్ఎస్ఎస్ గ్రూప్‌పైనే దాదాపు ?919 కోట్ల వివాదం ఉంది.

### మైనింగ్ వ్యవహారంలో ఏఎంఆర్ కు భారీ కాంట్రాక్ట్:

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్‌లోని మైనర్ ఖనిజాల రవాణాపై సీనరైజ్ ఫీజు వసూలు చేసేందుకు 'సీనరైజ్ కలెక్టింగ్ కాంట్రాక్టర్'గా ఏఎంఆర్ ఇండియా కాంట్రాక్ట్ దక్కించుకుంది (గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ప్రకాశం, విశాఖపట్నం జిల్లాల్లో సుమారు 650 చెక్‌పోస్టులు).

### ఓఎంఈపీఎస్ నిబంధనల ఉల్లంఘనపై ఆరోపణలు:

ప్రభుత్వ అధికారిక 'ఓఎంఈపీఎస్' పోర్టల్ నిబంధనలను ఉల్లంఘించి, ఏఎంఆర్ సంస్థ సొంత ప్రైవేట్ యాప్‌లు, వెబ్‌సైట్ల ద్వారా అనధికారిక పర్మిట్లు/రశీదులు జారీ చేసింది.

### యూపీఐ క్యూఆర్ కోడ్లు.. నగదు వసూళ్లు.. వందల కోట్ల ఆరోపణలు:

వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు లింక్ చేసిన యూపీఐ క్యూఆర్ కోడ్ల ద్వారా, అలాగే నేరుగా నగదు రూపంలో మైనింగ్ వ్యాపారుల నుంచి వందల కోట్ల రూపాయలు వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారనేది విజిలెన్స్, మైనింగ్ అధికారుల ప్రధాన ఆరోపణ.

### లగ్జరీ కార్లపై కూడా ఈడీ దృష్టి:

తాజా సోదాల్లో మహేష్ రెడ్డి నివాసాలు, కార్యాలయాల నుంచి మెర్సిడెస్- మేబ్యాక్, లెక్సస్, ఫెరారీ, లంబోర్ఘిని, నిస్సాన్ జీటీఆర్ వంటి సుమారు 11 అత్యంత ఖరీదైన లగ్జరీ కార్లను అధికారులు గుర్తించి, నిధుల మూలాలపై దర్యాప్తు చేస్తున్నారు.

### రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఆరోపణలు

ఈడీ సోదాలు, ఏఎంఆర్ సంస్థ అక్రమాల వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### జాతీయ స్థాయిలో దాడులు..
### తెలుగు ప్రధాన మీడియాలో మాత్రం మౌనం?

ప్రధాన మీడియా మౌనం: జాతీయ స్థాయిలో ఈడీ ఇంత భారీ ఎత్తున సోదాలు జరిపి, వందల కోట్ల అక్రమ నగదు లవాదేవీలు, లగ్జరీ కార్ల సీజ్ వ్యవహారాలు బయటపెడుతున్నా తెలుగు ప్రధాన దినపత్రికలు, ప్రముఖ న్యూస్ ఛానెళ్లు దీనిని కావాలనే తొక్కిపెట్టాయని ఆయన ఆక్షేపించారు. ఏ ఒక్క ప్రధాన ఛానెల్‌లోనూ దీనిపై సరైన చర్చగానీ, హెడ్‌లైన్స్ గానీ రాలేదని ఆయన వేలెత్తి చూపారు.

### మీడియా యజమానులతో సంబంధాలు.. నిధుల ప్రవాహంపై ప్రశ్నలు

మీడియా యజమానులతో సంబంధాలు ఒ నిధుల ప్రవాహం ఏఎంఆర్ సంస్థ ప్రమోటర్లకు ప్రధాన తెలుగు మీడియా సంస్థలు, పలు టీవీ ఛానెళ్ల మేనేజ్‌మెంట్లు/ యజమానులతో ప్రత్యక్ష, పరోక్ష వ్యాపార బంధాలు ఉన్నాయని విమర్శలు ఉన్నాయి. ఏఎంఆర్ గ్రూప్ నుంచి అడ్వర్టైజ్‌మెంట్లు, పెట్టుబడులు, స్పాన్సర్‌షిప్‌లు లేదా ఇతర ఆర్థిక రూపాల్లో మీడియా సంస్థలకు నిధులు మళ్లడం వల్లనే ఈడీ దాడుల విషయాన్ని కప్పిపుచ్చుతూ వార్తలను బ్లాక్ చేశారనే అంశాన్ని ఆయన బహిర్గతం చేశారు.

### రాజకీయ అండదండలు..
### మీడియా సంస్థల భాగస్వామ్యంపై ఆరోపణలు

రాజకీయ అండదండలు, మీడియా సంస్థల భాగస్వామ్యంతోనే గత ప్రభుత్వంలో మొదలైన ఈ అక్రమ వసూళ్ల వ్యవహారం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అధికారుల నివేదికలు ఉన్నప్పటికీ సజావుగా విచారణ జరగకుండా అడ్డుకోగలుగుతున్నారని ఆయన విమర్శించారు.

### ఇంగ్లీష్ మీడియాలో కథనం..
### తెలుగు మీడియాలో ఎందుకు అదృశ్యం?

ఇంగ్లీష్ ప్రధాన పత్రికలైన డెక్కన్ క్రానికల్, టైమ్స్ ఆఫ్ ఇండియా, ది హన్స్ ఇండియా తదితర పత్రికలు ఈ ఆర్థిక మోసం, నిధుల మళ్లింపు, కోల్‌కతా ఈడీ బృందం జరిపిన తనిఖీల వివరాలను వెలుగులోకి తీసుకురాగా, తెలుగు మెయిన్‌స్ట్రీమ్ మీడియాలో ఈ వార్త మాయమవడం విచిత్రం.

# రోశయ్య దూరదృష్టి వల్లే మిగులు బడ్జెట్

- తెలంగాణ ధనిక రాష్ట్రం.. అది రోశయ్య చలవే
- రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని వెల్లడి
- తన ఎదుగుదలకు రోశయ్య సలహా ఇచ్చారని గుర్తుచేసుకున్న సీఎం
- హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహ ఏర్పాటును సమర్థించిన రేవంత్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాజీ సీఎం రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ భవనం శ్రీమంతులకే కాదు, పేద ఆర్యవైశ్యుల బిడ్డలకు కూడా ఉపయోగపడాలన్నారు. ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవనం 2లో..

# ఏపీ టెట్-2026
# జూన్ ఫలితాలు విడుదల

- ఉత్తీర్ణులైన వారికి శుభాకాంక్షలు, అర్హత సాధించని వారికి ధైర్యం చెప్పిన లోకేశ్




అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవార్త. ఏపీ టెట్-2026 జూన్ కు సంబంధించిన ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం విడుదల చేశారు. ఈ పరీక్షలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు 51 శాతం ఉత్తీర్ణత సాధించగా, సాధారణ అభ్యర్థులు 47 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులందరికీ, ముఖ్యంగా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "ఇన్-సర్వీస్ 2లో..

# తెలంగాణలో లోక్ అదాలత్ సక్సెస్

- మొత్తం 1.51 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు పరిష్కారం
- 3,896 సైబర్ ఫ్రాడ్ కేసుల సెటిల్‌మెంట్
- బాధితులకు రూ.42.29 కోట్ల వాపసు
- కేసుల పరిష్కారంలో హైదరాబాద్, ఖమ్మం, గద్వాల యూనిట్లు టాప్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన మూడో జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో 3,896 సైబర్ మోసాల కేసులతో సహా మొత్తం 1.51 లక్షలకు పైగా రాజీపడదగిన (కాంపౌండబుల్) క్రిమినల్ కేసులను పరిష్కరించినట్లు తెలంగాణ పోలీస్ శాఖ ఆదివారం వెల్లడించింది. ఈ సెటిల్‌మెంట్ల ద్వారా సైబర్ నేరాల బాధితులకు ఏకంగా రూ.42.29 కోట్లు తిరిగి అందజేయడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా కోర్టులలో కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, కక్షిదారుల సమయం, డబ్బు ఆదా చేసే లక్ష్యంతో ఈ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇరు పక్షాల మధ్య రాజీ, పరస్పర అంగీకారం ద్వారా వివిధ రకాల కేసులను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం 2లో..

# 65 మార్కులు..
# 7 దశల్లో వెరిఫికేషన్

- మెగా డీఎస్సీపై జగన్ ప్రశ్నల వర్షం



అమరావతి (ప్రశ్న న్యూస్) టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్కాం జరిగిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై ఆయన సోషల్ మీడియా వేదికగా మరోసారి ధ్వజమెత్తారు. ఓ అభ్యర్థి విషయంలో జరిగింది సరైన, పారదర్శక విధానమేనా? అని 2లో..

# పదవి నుంచి తొలగించినందుకు
# బాధగా లేదు

## - పార్టీని వీడుతున్నానన్న ప్రచారాన్ని కొట్టిపారేసిన కొండా సురేఖ

- భవిష్యత్తులోనూ కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీ చేస్తామని స్పష్టం చేసిన కొండా దంపతులు
- స్థానిక నేతలపై పరోక్షంగా విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి
- త్వరలో తన భర్త కొండా మురళికి పదవి వస్తుందన్న సంకేతాలు ఉన్నాయని వెల్లడి



2లో..

# మోదీ మారథాన్ దౌత్యం

- రెండున్నర రోజుల్లో 15 భేటీలు! 2లో..



## పదవి నుంచి తొలగించినందుకు బాధగా లేదు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి కాల్స్ వస్తున్నా ఢిల్లీకి వెళ్లడం లేదని, తాము ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీని వీడేది లేదని మాజీ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ స్వయంగా వచ్చి తనను గెలిపించుకున్నారని, అలాంటిది తాను పార్టీ మారి కాంగ్రెస్ పెద్దల్ని అవమానించలేనని పేర్కొన్నారు. మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధగా లేదు కానీ, అకారణంగా తప్పించడం చాలా బాధ కలిగిస్తోందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కొండా సురేఖకు మళ్లీ కాంగ్రెస్ వరంగల్ ఈస్ట్ టికెట్ వస్తదని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో గెలిచిన తరువాత మళ్లీ కాంగ్రెస్ పెద్దల్ని కలుస్తానని, మరోసారి పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్‌లోని ఎంకే నాయుడు కన్వెన్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తలు, అభిమానులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించిన తరువాత తాము కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని కొండా దంపతులు తెలిపారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నవీన్ రాజ్ భుజాలపై నుంచి 24 మంది కార్పొరేటర్ లను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. గత పది రోజులుగా మీడియాకు, కార్యకర్తలకు దూరంగా ఉండటంపై మాజీ మంత్రి కొండా సురేఖ స్పందించారు. తమ ముఖ్య అనుచరుడు సుమంత్ బెయిల్ ప్రక్రియను పూర్తి చేయడంలో నిమగ్నం కావడం వల్లనే కలవడం కొంచెం ఆలస్యమైందని తెలిపారు. తమ కార్యకర్తలు పడ్డ బాధను తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో పలువురు నేతలు ఉదయం ఒక పార్టీలో, మధ్యాహ్నం మరో పార్టీలో అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. తాను ఎన్నడూ పదవుల కోసం ఆరాటపడలేదని, వైఎస్సార్ అకాల మరణం తర్వాత ఇక్కడున్న కొందరు స్వార్థ నాయకులు తమను మోసం చేశారని అన్నారు. గతంలో కేసీఆర్ సూచనతో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి పోటీ చేసి, అప్పటి మంత్రిని ఏకంగా 55 వేల ఓట్ల భారీ మెజారిటీతో ఓడించిన చరిత్ర తమదని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి తమను ఎవరూ బయటకు పంపలేదని క్లారిటీ ఇచ్చారు. తన రాజకీయ ప్రస్థానంలో మంత్రిగా మూడు కీలక శాఖలను ఎలాంటి చిన్న మచ్చ లేకుండా అత్యంత సమర్థవంతంగా నిర్వహించానని సురేఖ స్పష్టం చేశారు. పదవి అనేది కేవలం ఒక అలంకారం మాత్రమేనని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉంటే పదవితో పనిలేదన్నారు. తనను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేసినందుకు తాను బాధపడటం లేదన్నారు. తాము కాంగ్రెస్ పార్టీలోనే పుట్టి పెరిగామని, అనివార్యమైన తీవ్ర పరిస్థితులలో మాత్రమే బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) లోకి వెళ్లాల్సి వచ్చిందని, అంతే తప్ప ఏ పార్టీ నుండి తమను ఎవరూ వెళ్లగొట్టలేదని స్పష్టం చేశారు. ఢిల్లీ అధిష్ఠానం నుండి కూడా తమకు ఫోన్లు వస్తున్నాయని, తాము ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుండే కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసి గెలుస్తానని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చి తాము మంత్రి కాబోతున్నామని కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ ప్రాంతంలో రాజకీయ ప్రత్యర్థులపై కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒకరు 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి వెళ్లి ఎమ్మెల్సీ పదవి పొందారని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కనీసం నెల రోజులు కూడా ఆగకుండా మళ్లీ ఇటు జంప్ చేశారని పరోక్షంగా కడియం శ్రీహరిని విమర్శించారు. గుండు సుధారాణికి కుడా ఛైర్మన్ పదవి రావడానికి కొండా మురళి ఇచ్చిన మద్దతు లేఖే కారణమని, కానీ పదవి వచ్చిన తర్వాత ఆమె కనీసం ఫోన్ చేసి కృతజ్ఞతలు కూడా చెప్పలేదన్నారు. బసవరాజు సారయ్య, నాయిని రాజేందర్ రెడ్డిలకు గట్టి కౌంటర్ ఇస్తూ, మైక్ కనబడగానే ఊగిపోతున్నారని ఎద్దేవా చేశారు. బసవరాజు సారయ్యకు స్థానిక డివిజన్‌లో కనీసం ఒక కార్పొరేటర్‌ను గెలిపించుకునే స్థాయి కూడా లేదన్నారు. తనపై పోటీ చేసి గెలవడం కాదు, ముందు తమ అనుచరులపై కార్పొరేటర్‌గా గెలవాలని ఆమె సవాల్ విసిరారు. నాయిని రాజేందర్ రెడ్డి గతంలో వినయ్ భాస్కర్‌ను తట్టుకోలేక తమను బతిమాలి నియోజకవర్గానికి తీసుకెళ్లేవాడని కొండా సురేఖ తెలిపారు. భద్రకాళి ఆలయ పదవి విషయంలో హంగామా చేసిన ఆయన, వెంకట్ రెడ్డికి కుడా పదవి పోతే ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఇకపై తమ కుటుంబంపై ఎవరైనా మాట్లాడాలనుకుంటే ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ప్రజలకు సేవ చేస్తామన్నారు.

## రోశయ్య దూరదృష్టి వల్లే మిగులు బడ్జెట్

భవిష్యత్ తరాలకు పునాదులు వేయాలన్నారు. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారన్నారు. పేదరికం ఉన్నా కడుపులో దాచుకుంటారని సీఎం కొనియాడారు.

### రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లోనే

రోశయ్య విగ్రహం ఏర్పాటుపైన కొంతమంది విమర్శలు చేశారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే తాను హైదరాబాద్‌కు వచ్చానని, మంచైనా, చెడైనా నాది ఇక హైదరాబాదే అని రోశయ్య అన్న మాటలను సీఎం గుర్తుచేశారు. ఆయన మాటలను గౌరవించి రోశయ్య విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచస్థాయి నాయకుడు మహాత్మా గాంధీ అని, ప్రపంచంలో ఏ దేశం పోయినా గాంధీ గొప్పతనం తెలియని వారుండరన్నారు. భారత్ నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ మహాత్మా గాంధీ అన్నారు. ప్రపంచస్థాయి నేతగా గుర్తింపు తెచ్చుకున్న గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గర్వకారణమన్నారు. కాంగ్రెస్‌లో అనేక మంది ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషించారన్నారు.

### ముందు చూపు డీఎన్ఏ

పొట్టి శ్రీరాములు పోరాటంతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశ సమగ్రత కోసం గాంధీ ప్రాణాలిస్తే, పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించారన్నారు. ఆర్యవైశ్యులకు రావాల్సిన గుర్తింపు రాలేదని, ఆర్యవైశ్యుల పట్ల తెలంగాణ ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. పేదల ఆర్యవైశ్య బిడ్డలకు ఆత్మగౌరవ భవనం సంపూర్ణంగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్యులకు ఒక కార్పొరేషన్ పదవి ఇచ్చామని, కొడంగల్‌లో ఒక మున్సిపాలిటీలో ఆర్యవైశ్య కులానికి చైర్మన్ పదవి ఇచ్చామన్నారు. రాజకీయాల్లో ఆర్యవైశ్యుల వాటా వాళ్లే తీసుకోవాలన్నారు. కలిసి కట్టుగా ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు. ముందు చూపు, జాగ్రత్త ఆర్యవైశ్యులకు డీఎన్ఏలోనే ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### సీఎంలు మారిన ఆర్థిక మంత్రి ఆయనే

గతంలో సీఎంలు ఎంత మంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే కొనసాగించేవారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుదీర్ఘకాలం పాటు తాను రాజకీయాల్లో రాణిస్తానని రోశయ్య గుర్తించారన్నారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పేవారన్నారు. ఆవేశానికి ఆలోచన తోడైతే భవిష్యత్ ఉంటుందని సూచనలు చేశారని తెలిపారు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ, దూషించరన్నారు.

## 65 మార్కులు..7 దశల్లో వెరిఫికేషన్

ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. జగన్ తన పోస్టులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఒక అభ్యర్థికి 65 టెట్ మార్కులతో, ఏడు దశల వెరిఫికేషన్ తర్వాత ఉద్యోగం కేటాయించారు. అయితే, ఆ తర్వాత అదే అభ్యర్థి అనర్హుడని డీఈవో నిర్ధారించారని తెలిపారు. అలాంటప్పుడు ఆ ఏడు దశల వెరిఫికేషన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు. తనకు ఉద్యోగం ఎలా వచ్చిందో తెలియదని అభ్యర్థే చెప్పిన విషయాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. విమర్శలు వెల్లువెత్తిన తర్వాత, ఆ అభ్యర్థికి 2018 టెట్‌లో 77 మార్కులు వచ్చాయని అధికారులు చెప్పడంపై జగన్ సందేహాలు లేవనెత్తారు. ఆ మార్కులు ముందే ఉంటే, డీఈవో ఎందుకు అనర్హుడని ప్రకటించారని ప్రశ్నించారు. అంతేకాకుండా, ఆ 77 మార్కులు ఎస్‌జీటీ పోస్టుకు అవసరమైన పేపర్-1-ఏ కు బదులుగా, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పేపర్-2-బి లో వచ్చాయని, అయినా ఎలా అర్హత కల్పించారని నిలదీశారు. 2018 టెట్ స్కోర్‌తోనే ఉద్యోగానికి అర్హత ఉంటే, ఆ అభ్యర్థి 2025లో మళ్లీ టెట్ ఎందుకు రాశారని జగన్ ప్రశ్నించారు. ఇన్ని మలుపుల తర్వాత ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా జరిగిందని చెప్పగలరా? అని అన్నారు. ఇది డీఎస్సీ స్కామ్‌ను ప్రోత్సహించడం కాదా? అని ప్రశ్నిస్తూ, దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని జగన్ డిమాండ్ చేశారు.

## మంచి నీటిని అందించడంలో చంద్రబాబు విఫలం

**- మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**

అమరావతి : విశాఖపట్నంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉందని, ప్రజలకు మంచినీరు అందించడంలో చంద్రబాబు విఫలమయ్యారని వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు.

ఆదివారం విశాఖ నగర వైసీపీ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీరు బదులు మందు మాత్రం అందిస్తున్నారని దుయ్యబట్టారు. విశాఖలో మూడురోజులకు ఒకసారి మంచినీటిని ఇస్తున్నారని మండిపడ్డారు. మంచినీరు ఇవ్వలేని ప్రభుత్వం ఉంటే ఎంత.. పోతే ఎంత? అంటూ విమర్శించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వైసీపీ నాయకుడు కురసాల కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబుది వెన్నుపోటు పార్టీ అని విమర్శించారు.
విశాఖలో విచ్చలవిడిగా భూములు అమ్ముకుంటున్నారని, పేర్కొన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలను కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లాలని కోరారు. వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కల్యాణి మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమాన్ని గాలి కొదిలేశారని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్తల ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## మాతో కలిస్తే జీరో టారిఫ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని వేదికగా కొనసాగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమ్మిట్ సందర్భంగా చైనా అయిదు ప్రతిపాదనలను ప్రవేశపెట్టింది. బ్రిక్స్ ను మరింత క్రియాశీలక శక్తిగా మార్చడానికి ఉద్దేశించిన వ్యూహాత్మక ప్రణాళికలు ఇవి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో నిర్వహించిన బ్రిక్స్ సెషన్ 2లో చైనా విదేశాంగ ప్రతినిధుల బృందం దీన్ని ప్రతిపాదించింది. సభ్య దేశాల అభివృద్ధికి తోడ్పడేలా అయిదు ప్రతిపాదనలు రూపొందాయి. జిన్ పింగ్ ప్రసంగ పాఠం ఇది. దీని ఫుల్ టెక్స్ట్ ను చైనా విడుదల చేసింది. దీని ప్రకారం అంతర్జాతీయ నియమ నిబంధనలు లేని ప్రపంచం ఓ ట్రాఫిక్ సిగ్నల్ లేని చౌరస్తా లాంటిదని, అక్కడ తీవ్ర గందరగోళం ఏర్పడటం ఖాయమని షీ జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా సమానత్వం, న్యాయం అందరికీ దక్కాలనేదే ప్రతి ఒక్కరి ఆకాంక్ష అని పేర్కొన్నారు. అంతర్జాతీయ నియమాలను ప్రపంచ దేశాలన్నీ కలిసి సంయుక్తంగా రూపొందించాలే తప్ప, కొన్ని శక్తులు మాత్రమే శాసించకూడదని స్పష్టం చేశారు. బలవంతుడిదే రాజ్యం అనే ఆలోచనకు కాలం చెల్లిందని, ఆ పద్ధతిని వీడాలని పిలుపునిచ్చారు. ఆర్థిక ప్రగతిని సాధించడంలో భాగంగా తమ మార్కెట్ ను మరింతగా స్వేచ్ఛా శైలిలో విస్తరిస్తోన్నామని జిన్ పింగ్ వెల్లడించారు. తమతో అధికారిక దౌత్య సంబంధాలు కలిగి ఉన్న 53 ఆఫ్రికా దేశాల ఉత్పత్తులకు ఎటువంటి కస్టమ్స్ టారిఫ్ లేకుండా చైనా మార్కెట్లోకి అనుమతించే జీరో టారిఫ్ వాణిజ్య సదుపాయాన్ని కల్పించినట్లు ప్రకటించారు. ఆఫ్రికా దేశాలకే పరిమితం కాకుండా ప్రపంచంలోని ఇతర పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలతో కూడా అవకాశాలను పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, ఉమ్మడి ప్రయోజనాల కోసం ఏకపక్ష స్వేచ్ఛా వాణిజ్య విధానాలను మరింత వేగంగా విస్తరిస్తామని ఆయన స్పష్టం చేశారు. సభ్య దేశాల ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, అంతర్జాతీయ స్థిరత్వానికి బ్రిక్స్ ఎంతగానో దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం అంతర్జాతీయ వేదికలపై చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా గ్లోబల్ సౌత్ దేశాలన్నీ కూడా ఏకతాటి పైకి రావాల్సిన అవసరం ఉందని, సానుకూల ప్రయోజనాల కోసం స్వీయ చొరవను తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒకే సార్వభౌమత్వ విధానాలకు పరిమితం కాకుండా విభిన్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని బహుళ ధృవ ప్రపంచ నిర్మాణంలో బ్రిక్స్ పాత్రను సుస్థిరం చేయాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యతను జిన్‌పింగ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందులో భాగంగా మొదటి ప్రతిపాదనగా ఓపెన్ సోర్స్ ఐటీ ఏఐ ఇనిషియేటివ్ ను ప్రకటించారు. దీని ద్వారా బ్రిక్స్ ఏఐ ఓపెన్ సోర్స్ కమ్యూనిటీని స్థాపించి సభ్య దేశాల్లో అధునాతన లాంగ్వేజ్ మోడల్స్ అభివృద్ధికి సహకారం అందించాలి. రెండో ప్రతిపాదనగా వాణిజ్యం, పెట్టుబడుల సౌలభ్యం కోసం ప్రత్యేక ఆర్థిక మండలి భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా నూతన పారిశ్రామిక ఐక్యవేదికను నిర్మించాలని సూచించారు. డిజిటల్ ఫైనాన్స్ సిస్టమ్ ను ప్రోత్సహించడంలో భాగంగా బ్రిక్స్ డిజిటల్ ఎకోసిస్టమ్ క్లౌడ్ ప్లాట్‌ఫారమ్ ను నిర్మిస్తామని జిన్‌పింగ్ హామీ ఇచ్చారు. దీని పరిధిలో సభ్య దేశాల ప్రతినిధులకు డిజిటల్ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం, ఆధునిక టెక్నాలజీ మార్పిడిని సాగించడం వంటివి మూడో ప్రతిపాదనగా పేర్కొన్నారు. సంప్రదాయ పరిశ్రమల రూపురేఖలను మార్చి వాటిని ఆధునీకరించడానికి వీలుగా స్మార్ట్ ఫ్యాక్టరీల నిర్మాణంలో పరస్పర సాంకేతిక ప్రమాణాలను మెరుగుపర్చాలనేది నాలుగో ప్రతిపాదనగా ఆయన వివరించారు. అయిదో ప్రతిపాదన కింద విద్యా, పరిశోధన రంగాల్లో నూతన మార్పుల కోసం బ్రిక్స్ ఇంజినీర్ కల్టివేషన్ అలయన్స్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇది సభ్య దేశాల యువ ఇంజనీర్ల నైపుణ్య ప్రమాణాలను పరస్పరం గుర్తించడానికి, శాస్త్రీయ పరిశోధన మార్పిడి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి సహాయపడుతుందని వ్యాఖ్యానించారు. ఇటువంటి ఆలోచనల ద్వారా మాత్రమే సభ్య దేశాలలో సాంకేతిక ప్రతిభ పెంపొందుతుందని, మానవ వనరుల వినియోగం సమర్థవంతంగా సాగుతుందని అన్నారు.

## ఏపీ టెట్-2026 జూన్ ఫలితాలు విడుదల

ఉపాధ్యాయులు తమ అకడమిక్ నైపుణ్యాన్ని, నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారు. మీ కృషి, అంకితభావం ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని ఆయన ప్రశంసించారు. అదే సమయంలో, ఈసారి అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులు నిరాశ చెందవద్దని లోకేశ్ భరోసా ఇచ్చారు. "విజయం అనేది ఒక గమ్యం కాదు, అదొక ప్రయాణం. కాబట్టి పట్టుదలతో ప్రయత్నిస్తూనే ఉండండి" అని వారికి ధైర్యం చెప్పారు. లక్ష్యసాధన కోసం కృషి కొనసాగించాలని సూచించారు. టెట్ ఫలితాలను అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. దీంతో పాటు, అభ్యర్థుల సౌలభ్యం కోసం 9552300009 అనే వాట్సాప్ నంబర్ ద్వారా కూడా ఫలితాలను పొందే సదుపాయాన్ని కల్పించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసి ఫలితాలను సులభంగా చూసుకోవచ్చు. ఉపాధ్యాయ నియామకాలకు టెట్ అర్హత తప్పనిసరి కావడంతో ఈ ఫలితాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది.

## తెలంగాణలో లోక్ అదాలత్ సక్సెస్

దోహదపడింది. ఈ అవకాశాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పోలీసులు ప్రోత్సహించారు. ఇందుకోసం పరిష్కారానికి అర్హత ఉన్న కేసులను గుర్తించి, ఇరువర్గాలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. డీజీపీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, సెప్టెంబర్ 3న ప్రారంభమైన కేసుల పరిష్కార ప్రక్రియ సెప్టెంబర్ 12న ముగిసింది. ఈ సమయంలో మొత్తం 1,51,164 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో 21,843 ఎఫ్ఐఆర్ కేసులు, 1,404 విపత్తు నిర్వహణ కేసులు, 61,052 పెట్టీ కేసులు, 62,969 మోటార్ వాహన చట్టం కేసులు ఉన్నాయి. ప్రత్యేకించి, 3,896 సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం ద్వారా బాధితులకు రూ.42.29 కోట్ల మొత్తాన్ని తిరిగి చెల్లించారు. కేసుల పరిష్కారంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన పోలీస్ యూనిట్లలో హైదరాబాద్ (15,944 కేసులు), ఖమ్మం (10,955 కేసులు), గద్వాల (8,469 కేసులు), వరంగల్ (8,404 కేసులు), మల్కాజ్‌గిరి (8,109 కేసులు) ముందున్నాయి. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (టీజీఎల్ఎస్ఏ), జిల్లా జడ్జిలు, మేజిస్ట్రేట్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు (డిఎల్ఎస్ఏ), పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీల సమష్టి కృషితో ఇంత పెద్ద సంఖ్యలో కేసులను పరిష్కరించడం సాధ్యమైందని డీజీపీ తెలిపారు. ఈ సమన్వయంతో కూడిన ప్రయత్నం వల్ల లోక్ అదాలత్ గొప్ప విజయాన్ని సాధించిందని ఆయన పేర్కొన్నారు.

## మోదీ మారథాన్ దౌత్యం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దౌత్యపరంగా తనదైన శైలిని, అలుపెరగని శక్తిని మరోసారి ప్రదర్శించారు. ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా విజయవంతంగా ముగిసిన 18వ బ్రిక్స్ సదస్సు, ఆయన నిబద్ధతకు అద్దం పట్టింది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు కేవలం రెండున్నర రోజుల వ్యవధిలో, ప్రధాని మోదీ ఏకంగా 15 ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించి తన దౌత్య వేగాన్ని చాటుకున్నారు. ఈ అధికారిక సమావేశాలే కాకుండా, బ్రిక్స్ సదస్సు సెషన్లు, ఔట్‌రీచ్ సమావేశాల మధ్యలో పలువురు ప్రపంచ నేతలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులతో కూడా ఆయన అనేక పుల్-అసైడ్ (అనధికారిక) సమావేశాల్లో పాల్గొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చలతో ప్రధాని మోదీ ఈ దౌత్య మారథాన్‌ను ప్రారంభించారు. అదే రోజు సాయంత్రం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు. శనివారం ఉదయం హైదరాబాద్ హౌస్‌లో ఇథియోపియా ప్రధాని అబియ్ అహ్మద్ అలీతో చర్చలతో రోజును ప్రారంభించిన మోదీ, ఆ తర్వాత మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మహమ్మద్, వియత్నాం ప్రధాని లే మిన్ హంగ్‌లతో వరుసగా సమావేశమయ్యారు. అనంతరం బ్రిక్స్ సదస్సులో పాల్గొని, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో కీలక ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. సదస్సులో భాగంగా 'భారత్ ఇన్నోవేట్స్' ఎగ్జిబిషన్‌ను తిలకించడం, నేతలతో కలిసి మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఆదివారం కూడా ప్రధాని సమావేశాల పరంపర ఆగలేదు. బ్రిక్స్ భాగస్వామ్య, ఔట్‌రీచ్ దేశాల నేతలతో భేటీ అనంతరం, కజకిస్థాన్ ప్రధాని, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు, ఈజిప్ట్ అధ్యక్షుడు, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు, బురుండి అధ్యక్షుడు, నైజీరియా ఉపాధ్యక్షుడు, ఉగాండా ఉపాధ్యక్షురాలితో ఒకరి తర్వాత ఒకరితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. మొత్తం మీద, బ్రిక్స్ సదస్సు వేదికగా ప్రధాని మోదీ చూపిన చొరవ, ఆయన జరిపిన వరుస సమావేశాలు ప్రపంచ దేశాలతో సంబంధాలను బలోపేతం చేయాలన్న భారత్ సంకల్పాన్ని మరోసారి స్పష్టం చేశాయి.

## కాంగ్రెస్‌ను వీడేది లేదు.. నా పదవి తీసే ధైర్యం ఎవరికీ లేదు

**- కొండా మురళి**



తన పదవిని తీసేసే ధైర్యం ఎవరికీ లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కొండా సురేఖ భర్త కొండా మురళి అన్నారు. నమ్మిన వాళ్ళకు న్యాయమే చేశానని ఆయన చెప్పారు. సురేఖ గెలుపునకు రాహుల్‌గాంధీ కృషిచేశారని అన్నారు. ప్రధానిని చేసి రుణం తీర్చుకుంటానని చెప్పారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజలే ముఖ్యమని అన్నారు. కృతజ్ఞత తమ రక్తంలో, కుటుంబంలో ఉన్నదని తెలిపారు. ముస్లింలతో తమకు మంచి అనుబంధం ఉన్నదని కొండా మురళి చెప్పారు. కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని అన్నారు. కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చాడని ఆయన గుర్తుచేసుకున్నారు. ఎంతకాలం బతికామన్నది కాదు, ఎలా బతికామన్నదే ముఖ్యమని అన్నారు. ప్రజలు, కార్యకర్తల ఆశీర్వాదం వల్లే ఈ స్థాయికి వచ్చామని చెప్పారు. ఉదయం ఒకవైపు, సాయంత్రం ఒకవైపు కాకుండా ఒక్కవైపే ఉండండని సూచించారు. తమ ఇద్దరిదీ ఒకే మాట అని, తమ బిడ్డది మరొక మాట అని కొండా మురళి చెప్పారు. ఆమె ఏం చేస్తుందో తమకు తెలియదని అన్నారు. తాను బెదిరించి కబ్జా చేసినట్లు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమని చెప్పారు. తమ బిడ్డ మాటలకు తమకు సంబంధం లేదని అన్నారు. రాజశేఖర్ రెడ్డి తనపై బాగా నమ్మకం ఉంచిండని, రాజశేఖర్ రెడ్డి లేని కేబినెట్‌లో తాము ఉండలేక పోయామని చెప్పారు. కార్యకర్తల కోసమే పార్టీలో ఉంటామని అన్నారు. హరీష్ రావు, తాను అన్ని కులాలను కలుపుకొని పోతామని కొండా మురళి చెప్పారు. కార్యకర్తల కోసం తాను ఏమైనా చేస్తానని, వారే తన బలం, బలగం, ధైర్యమని అన్నారు. తాము ఈ విధానానికే కట్టుబడి ఉంటామని తెలిపారు.

## కేసీఆర్ ఓనర్ కమ్ డ్రైవర్ జీవో తెచ్చి మా బతుకులు బాగు చేసిండు

**- జీహెచ్ఎంసీ కార్మికుడు**



జీహెచ్ఎంసీ కార్మికులు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గళం విప్పారని తెలిసిందే. చెత్త సేకరణ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జీహెచ్ఎంసీ కార్మికులు అసెంబ్లీని ముట్టడించగా.. పోలీసులు వారిని అడ్డుకుని అరెస్ట్ చేసి ఎల్బీ స్టేడియంలో బంధించారు. ప్రైవేట్ ఏజెన్సీల మాయలో మూడున్నర దశాబ్ధాల ఇంటి చెత్త సేకరణ కార్మికుల పొట్టకూడదని వేడుకుంటున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాంకీ సంస్థకు తొత్తుగా మారి వాళ్లను సంకలో పెట్టుకొని మమ్మల్ని అణగదొక్కాలని చూస్తోంది.. దీన్ని అడ్డుకునేందుకు ప్రాణాలు అర్పించడానికైనా సిద్ధంగా ఉన్నామని ఓ సీనియర్ జీహెచ్ఎంసీ కార్మికుడు హెచ్చరించాడు. కేసీఆర్ ఉన్నప్పుడు ఓనర్ కమ్ డ్రైవర్ అనే జీవో తీసుకొచ్చి.. ఇట్లా దొంగతనంగా కాకుండా అసెంబ్లీలో పెట్టి బహిర్గతం చేసి మీరు ఈ విధంగా బతకండి.. ఎవరికైతే బండ్లు లేవో వాళ్లకు సబ్సిడీ కింద బండ్లు ఇప్పిస్తామని ఇప్పించారు.. కేసీఆర్ తీసుకున్న ఈ గొప్ప నిర్ణయం మాకు వందకు వంద శాతం చాలా ఉపయోగపడ్డది. మా జీవితాలను బాగు చేశారని సదరు కార్మికుడు చెప్పుకొచ్చారు. మరో కార్మికురాలు మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచి ఈ పని చేస్తున్నం.. మా కష్టమేందో మేమే చేయాలి. వాళ్లు మమ్మల్ని మగవాళ్లు, ఆడవాళ్లు అని చూడకుండా కొట్టి జీపుల్లో తీసుకొస్తున్నరు. మా మహిళల మీద అంత దౌర్జన్యం చేస్తే ఏమొస్తుంది.. పుట్టినప్పటి నుంచి అదే కష్టపడుతున్నాం. మా అమ్మానాన్నల రోజుల నుండి చెత్త సేకరణ చేస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నాము ఆ కష్టంతోనే మేం బతుకుతాం. రాంకీ కింద పనిచేయడం మావల్ల కాదు.. మాది మాకే కావాలి.. మేమిక్కడ జీతగాళ్ల లెక్క నిల్చున్నం. రేవంత్ సర్కార్ ఓనర్లను తీసుకొచ్చి జీతగాళ్లను చేశారని మండిపడ్డది. పేరుకేమో మహిళలను కోటీశ్వరురాళ్లను చేస్తమంటరు.. మార్పు లేదు ఏం లేదు.. మమ్మల్ని రోడ్డుమీదికి తీసుకొచ్చి కూర్చోబెట్టిర్రని ఫైర్ అయ్యింది.

## జెయింట్ వీల్‌లో చిక్కుకున్న మహిళ జుట్టు..



ముంబై: జాతరను సందర్శించిన ఒక మహిళ అక్కడ ఏర్పాటు చేసిన జెయింట్ వీల్ ఎక్కింది. అయితే సీటు వెనుక ఉన్న బేరింగ్‌లో ఆమె జుట్టు చిక్కుకున్నది. జెయింట్ వీల్ వేగంగా తిరుగడంతో ఆమె జుట్టును బేరింగ్ బలంగా లాగింది. ఈ నేపథ్యంలో ఆ మహిళ తల చర్మంలో కొంతభాగం ఊడివచ్చింది. రక్తం కారడంతో తీవ్ర బాధతో ఆమె అల్లాడిపోయింది. (ఔశీఘఅ'ం ఝఅతీ ఝబస్త్రష్ట్ ×అ ఖీవతీతీఅం ఔష్ట్రవవశ్రీ) మహారాష్ట్రలోని యవత్మాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం మహగావ్ తాలూకాలో 'తన్వా పోలా' జాతర జరిగింది. పునేశ్వర్ మహాదేవ్ ఆలయంలో వార్షిక సంప్రదాయం ప్రకారం నిర్వహించిన ఒక్క రోజు జాతరకు భక్తులు పోటెత్తారు. కాగా, ఫుల్‌సావంగికి చెందిన 25 ఏళ్ల బాలి మారోతి కూడా ఈ జాతరను సందర్శించింది. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన జెయింట్ వీల్‌ను ఆమె ఎక్కింది. అయితే ఆ రైడ్ వేగంగా తిరిగినప్పుడు ఆ యువతి కూర్చున్న సీటు వెనుక భాగంలోని తిరిగే బేరింగ్‌లో ఆమె జుట్టు చిక్కుకున్నది. జెయింట్ వీల్ మరింత వేగంగా తిరుగడంతో చిక్కుకున్న ఆమె జుట్టును ఆ బేరింగ్ మరింత బలంగా లాగింది. ఈ నేపథ్యంలో ఆ మహిళ తల చర్మంలో కొంతభాగం ఊడివచ్చింది. రక్తం కారుతుండగా ఆ మహిళ బాధతో అరిచింది. మరోవైపు అక్కడున్న స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించారు. ఆ రైడ్‌ను తక్షణమే నిలిపివేశారు. ఆ మహిళను సురక్షితంగా రైడ్ నుంచి దించారు. ఆ వెంటనే చికిత్స కోసం ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే జాతర సమయాల్లో ఏర్పాటు చేసే రైడ్‌ల భద్రతపై మరోసారి ఆందోళనలు రేకెత్తించింది.

ప్రజాప్రశ్న



## రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులుగా కొండ రమేష్



ఎల్లారెడ్డిపేట(ప్రశ్న న్యూస్) రాచర్ల గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ కు అరుదైన పదవి దక్కింది.రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ గా కొనసాగుతున్న కొండ రమేష్ గౌడ్ ను తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు చక్కటి వెంకటేష్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంతోపాటు జిల్లాతో పాటు మండలాల్లో గల సర్పంచుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఏ.టి యాదవ్ కు, తనకు రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించిన సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చక్కటి వెంకటేష్ యాదవ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గణేష్ ఉత్సవాల వేళ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

**- సికింద్రాబాద్ జోన్ సెంట్రల్ పీస్ కమిటీ**



**సికింద్రాబాద్, (ప్రశ్న న్యూస్)** రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సికింద్రాబాద్ జోన్ పరిధిలోని గణేష్ మండపాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణపై సెంట్రల్ పీస్ కమిటీ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించింది.నగరంలో ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, మతసామరస్యంతో నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు అధికారులు, పీస్ కమిటీ ప్రతినిధులు ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. మండపాల వద్ద భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ డీసీపీ ఎం.ఎస్. రక్షితా కృష్ణమూర్తి, అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య, చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి, గాంధీనగర్ ఏసీపీ యాదగిరి, ఓయూ ఏసీపీ జగన్ తో పాటు జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు.అలాగే సెంట్రల్ పీస్ కమిటీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్, మాజీ ఏజీపీఏ అబ్దుల్ కబీర్, ఉపాధ్యక్షులు ఫరీదుద్దీన్ యూనుస్, మాడపు చంద్రశేఖర్, డాక్టర్ యూసుఫ్ హమీది, కన్వీనర్ సయ్యద్ ఖలీద్ షా చిస్తీ, సభ్యులు శ్రీలత, బసంతి కౌర్, మల్లం రమేష్, అరఫాత్, మొహమ్మద్ అలీ, జహంగీర్, తదితరులు హాజరయ్యారు.

## మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించండి

**- పర్యావరణాన్ని కాపాడండి**

**- శ్రీనిధి మహిళా ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ - బాపట్ల పుష్పలత**







**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజించాలని శ్రీనిధి మహిళా ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బాపట్ల పుష్పలత అన్నారు.హెచఎండిఏ సహకారంతో హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం( హైదరాబాద్ జిందాబాద్) శ్రీనిధి మహిళా ఫౌండేషన్ ప్రజాసంకల్పం స్వచ్ఛంద సంస్థ, ప్రజాసంకల్పం మీడియా ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గత పది సంవత్సరాలనుండి మట్టి గణపతుల ఉచిత పంపిణి చేస్తున్నాము అని అన్నారు.రామంతాపూర్ చిన్నచెరువు కట్ట కింద భరత్ నగర్ క్రాస్ రోడ్డు లో ఆర్టీసి కాలనీలో మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించే విధంగా అవగాహనా కార్యక్రమాలు చేస్తున్నాము అని అన్నారు.హెచ్ఎండిఏ ప్రతి సంవత్సరం ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నదని అన్నారు.హైదరాబాద్ జిందాబాద్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ప్రతిష్టించడం వలన నగరంలో హుస్సేన్ సాగర్, చెరువులు కుంటలు కాలుష్యానికి గురవుతున్నాయని, పర్యావరణానికి హానికరం కాని మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలని పిలుపు నిచ్చారు. నగరంలో వైభవంగా నిర్వహించుకొనే "వినాయక చవితి" పండుగ సందర్భంగా అందరూ ఇండ్లలోనూ, అపార్ట్‌మెంట్స్, కాలనీ, బస్తీలలో సామూహికంగాను మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్ రాలపల్లి కుసుమ మేడం,సరిత,ప్రజావాణి సంస్థ ఫౌండర్ ఎర్రం శ్రీనివాస్, రవీందర్ రావు, పోలిశెట్టి సత్యనారాయణ,ముదిగొండ శివ ప్రసాద్,సాయి వర్ధన్, మండల శివకుమార్,వెంకటేష్,బాపట్ల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**- పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలనే వినియోగించాలి: ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస(ప్రశ్న న్యూస్)** విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి కృపతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ప్రతి కుటుంబంలో ఆనందాలు వెల్లివిరియాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే వినాయక చవితిని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని సూచించారు.

**రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలి** విఘ్నేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం, సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు.వినాయక చవితి ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు, సంతోషాలు, శాంతి, శ్రేయస్సును నింపాలని ఆకాంక్షిస్తూ పలాస నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికీ గౌతు శిరీష వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

### పూజలు అందుకోవడానికి

## కొలువుతీరిన గణనాథులు

**- నేడే వినాయక చవితి**

**- అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు ముస్తాబైన మండపాలు**



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** వినాయక చవితి పర్వదినానికి సర్వసిద్ధమైనది. పూజలు అందుకోవడానికి గణనాథుడు సిద్ధమయ్యాడు. ఇందుకోసం మండపాలు సిద్ధమయ్యాయి. మండపాలలో పూజలు అందుకోవడానికి గణనాథులు కొలువు తీరారు. వినాయక చవితి పర్వదినాన ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రోడ్లపై పడ్డ గోతులను పూడ్చివేశారు. చెరువులలో గణనాథుని నిమజ్జనం చేసేందుకు చెరువుల అన్ని ఏర్పాట్లను చేశారు. చెరువుల పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తచెదారాన్ని తొలగించారు. గణనాథుని చెరువులలో నిమజ్జనం చేసేందుకు వీలుగా చెరువుల వద్ద విద్యుత్ లైట్లను అమర్చారు. చెరువులలో వినాయకులను నిమజ్జనం చేసేందుకు జెసిబిలను అందుబాటులో ఉంచారు.

### వినాయక చవితి విశిష్టత

భద్రపద మాసంలో వచ్చే శుద్ధ చతుర్థిని వినాయక చవితి గా జరుపుకుంటారు. సకల విఘ్నాలను తొలగించే దైవంగా, ప్రథమ పూజలను అందుకునే దేవుడిగా వినాయకుడిని కొలుస్తారు. జ్ఞానానికి,సమృద్ధికి, ఐశ్వర్యానికి గణేషుడు ప్రతీక. ఈ పండుగను ఇండ్లలోనూ వీధులలోనూ అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. లోక కళ్యాణం కోసం బాలగంగాధర్ తిలక్ కాలంలో ఈ పండుగను బహిరంగ వేదికగా విస్తరించారు.

### గణనాధుడి పూజా విధానం

వినాయకుడిని 21 రకాల పవిత్రమైన పత్రీలతో ( మాచిపత్రి, మారేడు పత్రి, గరిక మొదలైన పత్రిలతో )పూజిస్తారు. ఇదేవిధంగా వినాయకుడికి అత్యంత ప్రీతిపాత్రమైన ఉండ్రాళ్ళు, కుడుములు, మోదకాలు, గారెలు, పులిహోరను నైవేద్యంగా పెడతారు.

### నిమజ్జనం

ఇండ్లలో లేదా మండపాలలో ప్రతిష్టించిన గణనాధుల విగ్రహాలను 1,3,5,7, లేదా 11 రోజుల పూజల తర్వాత భక్తిశ్రద్ధలతో జలాశయంలో గణనాథుడిని నిమజ్జనం చేస్తారు

### గంగమ్మ ఒడికి గణనాథుడు

పండగ ముగింపు సందర్భంగా జరిగే శోభాయాత్రలు ఊరేగింపులు ఈ సందర్భంగా హైలెట్స్ గా నిలుస్తాయి. 11 రోజులు పూజలు అందుకున్న గణనాథుడు ఇక సెలవు అంటూ గంగమ్మ ఒడికి చేరుకుంటారు.

### మట్టి వినాయకుల పై విస్తృతంగా ప్రచారం

పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాలకు పూజలు చేయాలంటూ విస్తృతంగా ప్రచారం చేశారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి , ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాల పై ప్రచారం చేసి ఉచితంగా పంపిణీ చేశారు. జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ భవనం బీబీఆర్ ఆసుపత్రి సమీపంలో, బాలానగర్ కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ సమీపంలోబోధి సత్వ స్కూల్, సుభాష్‌నగర్, కుత్బుల్లాపూర్ . కొంపల్లి, ఆనంద్‌బాగ్ . రాంపల్లి నాగారం లో ఉచితంగా మట్టి వినాయకులను అందజేశారు.ఈ సందర్భంగా ప్రజలకు మట్టి గణపతి విగ్రహాల వినియోగం వల్ల కలిగే పర్యావరణ ప్రయోజనాలను అధికారులు వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఓపి )విగ్రహాలు కృత్రిమ రంగుల వినియోగం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున, వాటికి బదులుగా సహజ మట్టితో తయారు చేసిన పర్యావరణహిత గణపతి విగ్రహాలను వినియోగించాలని సూచించారు.మట్టి గణపతి విగ్రహాలు నీటిలో సులభంగా కరిగిపోవడంతో పాటు పర్యావరణానికి అనుకూలంగా ఉంటాయని, ప్రజలు పర్యావరణహిత పద్ధతుల్లో వినాయక చవితి పండుగను నిర్వహించాలని అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.

## వర్షాలు.. వ్యాధుల ముప్పు

**- మలేరియా, డెంగ్యూ, స్క్రబ్ టైఫస్‌పై ప్రత్యేక నిఘా**

**- క్షేత్రస్థాయిలో నివారణ చర్యలు ముమ్మరం: మంత్రి సత్యకుమార్ యాదవ్**



**అమరావతి(ప్రశ్న న్యూస్)** వర్షాలతో పాటు అంటువ్యాధుల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. మలేరియా, డెంగ్యూ, స్క్రబ్ టైఫస్, టైఫాయిడ్, నీరు--ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. కేసులు పెరుగుతున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పరిమితికి మించి కేసులు నమోదైతే అన్ని స్థాయిల అధికారులకు వెంటనే అలర్ట్ మెసేజ్‌లు వెళ్లేలా ఆన్‌లైన్ వ్యవస్థను రూపొందించాలని సూచించారు.మలేరియా ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో మందు పిచికారీ, దోమతెరల పంపిణీ, దోమల పిల్లల నిర్మూలన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో దోమల నియంత్రణ చర్యలను వేగవంతం చేయడంతోపాటు వర్షాల వల్ల నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి దోమల పెరుగుదలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు.దోమల పెరుగుదలకు కారణమయ్యే నీరు నిలిచిన ప్రాంతాలు, పూడికపడిన కాలువలు, చెత్తకుప్పలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## తిరుమల వాహనాలపై '15 వేల' పుకారు

**- ప్రైవేటు వాహనాలకు కొత్త ఆంక్షలేవీ లేవు**

**- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం..**

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**- భక్తులను తప్పుదోవ పట్టిస్తే కఠిన చర్యలు: ఎస్పీ సుబ్బరాయుడు**



**తిరుపతి (ప్రశ్న న్యూస్)** తిరుమలకు వెళ్లే ప్రైవేటు వాహనాలకు రోజుకు 15 వేలకే పరిమితి విధించారంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారానికి తిరుపతి జిల్లా పోలీస్ శాఖ చెక్ పెట్టింది. తిరుమలకు ప్రైవేటు వాహనాలపై ఎలాంటి కొత్త ఆంక్షలు విధించలేదని స్పష్టం చేసింది. 15 వేల వాహనాల సంఖ్య దాటితే చెక్‌పాయింట్ల వద్ద నిలిపివేస్తారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తేల్చిచెప్పింది.

**పుకార్లు సృష్టిస్తే కేసులే** ఈ ప్రచారంపై ప్రాథమిక విచారణ జరిపిన పోలీసులు.. వాస్తవాలను నిర్ధారించుకోకుండా ప్రజలు, భక్తులను తప్పుదోవ పట్టించేలా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేసినట్లు గుర్తించారు. సోషల్ మీడియాలో వైరల్ అయ్యే నిర్ధారణలేని పోస్టులు, వీడియోలు, సందేశాలను నమ్మవద్దని.. ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని భక్తులను కోరారు.

**బ్రహ్మోత్సవాల వేళ అప్రమత్తం** శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తుల రద్దీ, వాహనాల రాకపోకలు, ట్రాఫిక్, భద్రతపై పోలీస్ శాఖ, టీటీడీ సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.టీటీడీ, పోలీస్ శాఖ పేరుతో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసి భక్తుల్లో అయోమయం సృష్టించే వారిని ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు. అసత్య ప్రచారాలతో భక్తులను గందరగోళానికి గురిచేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## అంకురార్పణతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

**- రేపు రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య సేనాధిపతి ఉత్సవం**



తిరుమల(ప్రశ్న న్యూస్) శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సోమవారం అంకురార్పణతో బీజం పడనుంది. సెప్టెంబరు 15 నుంచి ప్రారంభమయ్యే వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు వైఖానస ఆగమ సంప్రదాయం ప్రకారం సెప్టెంబరు 14న రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య అంకురార్పణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.

ఆలయంలోని యాగశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ప్రతి వైదిక ఉత్సవానికి ముందు అంకురార్పణ నిర్వహించడం ఆగమ సంప్రదాయంగా వస్తోంది. నవధాన్యాలను మొలకెత్తించి భూమండలం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశుపక్ష్యాదులతో ప్రకృతి సస్యశ్యామలంగా వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థిస్తారు.

**సేనాధిపతి ఉత్సవం** అంకురార్పణలో భాగంగా సర్వసైన్యాధ్యక్షుడైన శ్రీ విష్వక్సేనులవారికి ప్రత్యేక ఉత్సవం నిర్వహిస్తారు. శ్రీవారి సేనాధిపతిగా భావించే విష్వక్సేనులవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగిస్తారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు జగద్రక్షకుడైన శ్రీవారి ఆజ్ఞతో విష్వక్సేనులవారు మాడ వీధుల్లో విహరిస్తారని ప్రాశస్త్యం.

**ముందుగా మేదినిపూజ** నవధాన్యాలు మొలకెత్తేందుకు అవసరమైన పుట్టమన్నును సేకరించే ముందు భూదేవిని ప్రసన్నం చేసుకునేందుకు మేదినిపూజ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అర్చకులు భూసూక్తాన్ని పఠిస్తారు.

**నవధాన్యాలతో అంకురార్పణ** వైఖానస ఆగమంలోని ముఖ్యమైన క్రతువుల్లో అంకురార్పణం లేదా బీజవాపనం ఒకటి. ముందుగా పాలికల్లో పుట్టమన్ను నింపి, వాటిలో నవగ్రహాలకు సంకేతంగా భావించే నవధాన్యాలను విత్తుతారు. విత్తనాలు చక్కగా మొలకెత్తాలని కోరుతూ ఓషధీసూక్తాలను పఠిస్తారు.గోధుమలు సూర్యుడికి, బియ్యం చంద్రుడికి, కందులు కుజుడికి, పెసలు బుధుడికి, శనగలు బృహస్పతికి, అలసందలు శుక్రుడికి, నువ్వులు శనికి, మినుములు రాహువుకు, ఉలవలు కేతువుకు సంకేతంగా భావిస్తారు. యాగశాలలో పాలికల చుట్టూ అష్టదిక్పాలకులు ఇంద్రుడు, అగ్ని, యముడు, నిరృతి, వరుణుడు, వాయుదేవుడు, కుబేరుడు, ఈశానుడితోపాటు మొత్తం 49 మంది దేవతలను ఆవాహన చేస్తారు.

**బ్రహ్మోత్సవాల తొమ్మిది రోజులూ పెంపకం** పాలికల్లో విత్తిన నవధాన్యాలను బ్రహ్మోత్సవాల తొమ్మిది రోజుల పాటు పెంచుతారు. చివరి రోజున మొలకలను వేరుచేసి స్వామివారికి అక్షతారోపణ చేస్తారు. ఈ మొలకలు ఎంత బాగా చిగురిస్తే బ్రహ్మోత్సవాలు అంత ఘనంగా సాగుతాయన్నది భక్తుల విశ్వాసం.శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణతో ఆధ్యాత్మికంగా శ్రీకారం చుట్టనుండటంతో తిరుమలలో ఉత్సవ సందడి ప్రారంభం కానుంది.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం..

## మొబైల్ టార్చ్ వెలుగులో గర్భిణీలకు ఆపరేషన్



పాట్నా: ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సుమారు గంట వరకు అక్కడ అంధకారం అలముకున్నది. ఈ నేపథ్యంలో మొబైల్ టార్చ్‌లైట్ వెలుగులో ఇద్దరు గర్భిణీలకు డాక్టర్లు ఆపరేషన్ కొనసాగించారు. బీహార్‌లోని జముయి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 11న ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్‌లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జనరేటర్ బ్యాకప్ లోపం వల్ల సుమారు 45 నిమిషాల పాటు కరెంట్ సరఫరా కాలేదు.కాగా, ఆ ఆపరేషన్ థియేటర్‌లో అప్పటికే ఇద్దరు గర్భిణీలకు సర్జరీలు నిర్వహిస్తున్నారు. కరెంట్ సరఫరా నిలిచిపోవడంతో మొబైల్ టార్చ్‌లైట్ వెలుగులోనే డాక్టర్లు శస్త్రచికిత్సలు కొనసాగించారు. ఆపరేషన్ థియేటర్‌లో చాలా సేపటి నుంచి కరెంట్ లేదన్న విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని డాక్టర్లు, వైద్య సిబ్బంది ఆరోపించారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినట్లు వారు విమర్శించారు. రోగులు, వారి కుటుంబ సభ్యులు కూడా దీనిపై ఆందోళన చెందారు.మరోవైపు ఈ సంఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరుగుతున్నదని జముయి సదర్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ తనేష్ కుమార్ తెలిపారు. విద్యుత్ అంతరాయాలు, బ్యాకప్ వైఫల్యాల నివారణకు తగిన చర్యలు చేపడతామని ఆయన చెప్పారు.

## ఒక నియంత తలవంచిన రోజు స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ





పటన్ చెరు (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 17 తేదికి ఒక గొప్ప చరిత్రక ప్రాధాన్యత ఉందని ఎంఎల్‌సీ అంజిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర బీజేపి ఆదేశాల మేరకు పటన్ చెరు ఐ. బి బంగ్లాల్లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ సన్నాహక సమావేశం సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతు సెప్టెంబర్ 17 న ఒక నియంత తలవంచిన రోజని అన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులను, అమరవీరులను ఈ రోజున స్మరించుకొని నివాళులు అర్పించడమే వారికి మనమిచ్చే గొప్ప గౌరవమని తెలిపారు. కామధేను పౌండేషన్ అధ్యక్షులు, ఇంటలెక్చువల్ కన్వీనర్ పి. వెంకటేష్ మాట్లాడుతు ధర్మగంటలు మోగని దుర్గం వంటి నిజాం గడీని బద్దలు కొట్టిన భారత సైన్యం ఆపరేషన్ పోలోతో తెలంగాణకు స్వేచ్ఛా వాయువులు ప్రసరించిన సెప్టెంబర్ 17 ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని, హైదరాబాదు సంస్థానం విముక్తి పొందిన ఈ రోజును తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, రాజశేఖర్, ప్రతాప్ రెడ్డి, అధిక సంఖ్యలో జిల్లా బీజేపి కార్యకర్తలు,పాల్గోన్నారు.

## మేడ్చల్ కోర్టు సముదాయ భవనానికి శంకుస్థాపన



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )**ఆదివారం ప్రధాన న్యాయమూర్తి ( పరిపాలనా న్యాయమూర్తి ) జస్టిస్ కె. లక్ష్మణ్ , హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విజయసేన్ రెడ్డి , జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు మేడ్చల్ కోర్టు సముదాయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆర్, బీ శాఖ అధికారులు నిర్ణీత గడువులోగా కోర్టు భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు.మేడ్చల్ లో కోర్టు సముదాయ భవనం ఏర్పాటు చేయాలన్న దశాబ్దాల కలను సాకారం చేయడంలో పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ నైతిక బాధ్యత తీసుకుని, అవసరమైన మార్గదర్శకత్వం అందించారు.అలాగే, జస్టిస్ విజయసేన్ రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. హనుమంత్ రెడ్డి చేసిన కృషిని అభినందిస్తూ, రూ. 117 కోట్ల ప్రాజెక్టు కీలక మైలురాయిని చేరుకోవడంలో ఆయన చేసిన నిరంతర ప్రయత్నాలను ప్రశంసించారు.కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన టెక్నికల్ సాంక్షన్ తదితర అనుమతులు పొందడంలో హైకోర్టు న్యాయమూర్తులు విశేష సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, సైబరాబాద్ సీపీ డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## సమాజంలో గౌరవం కోసం జీవించేవాళ్లు ఆర్య వైశ్యులు: సీఎం రేవంత్ రెడ్డి



**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం అధికంగా ఉన్న వాళ్లని,ఆర్యవైశ్యుల్లో చాలా మంది పేదలున్నప్పటికీ.. ఆత్మగౌరవం కోసం పేదలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి ఇష్ట పడరని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఆదివారం ఉప్పల్ భగయత్ లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి టీజీ వెంకటేష్,ఎంఎల్ ఏ లు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, బండారి లక్ష్మారెడ్డి,ప్రకాష్ గౌడ్,మల్ రెడ్డి రంగా రెడ్డి,నవీన్ యాదవ్,ఎంఎల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, మాజీ ఎంపీ మధు యాష్కీ,ఆర్యవైశ్య ప్రముఖులు హాజరైనారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కష్టాలు బాధలు ఉన్నా సమాజంలో గౌరవం కోసం జీవించేవాళ్లు ఆర్య వైశ్యులని, నేను ఎప్పుడూ ఆర్యవైశ్యుల శ్రేయోభిలాషి నేనని అన్నారు.గ్రామంలో ఎంత పేదవాడు పోయినా కనీసం తినడానికి అప్పు ఇచ్చే వాళ్లు ఆర్యవైశ్య సోదరులని గ్రామంలో ఏ శుభకార్యం ఉన్నా మొదట గుర్తుకు వచ్చేది ఆర్యవైశ్య సోదరులే అని తెలిపారు.ప్రపంచంలో ఉన్నవి రెండే వృత్తులు.. అవి వ్యవసాయం, వ్యాపారం..మాజీ ముఖ్యమంత్రులు చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, వైఎస్‌లు గల్లాపెట్టె నిర్వహణ బాధ్యతను ఆర్యవైశ్యులకే ఇచ్చారని గుర్తు చేసుకున్నారు.జూన్ 2, 2014న తెలంగాణ ఏర్పాటు అయిన నాడు 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడిందంటే కారణం ఆనాటి ఆర్థిక మంత్రి రోశయ్యని అన్నారుశాసనమండలిలో దూకుడుగా నేను మాట్లాడితే రోశయ్య నన్ను పిలిచి ఆవేశం తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే పైకి వస్తామని ఆశీర్వదించారు..భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగిన ఆర్యవైశ్య బిడ్డ మహాత్మా గాంధీ అని వివరించారు.ప్రపంచస్థాయి నేతగా గుర్తింపు తెచ్చుకున్న మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గర్వ కారణం అన్నారు.పేదల ఆర్యవైశ్య బిడ్డలకు ఆత్మగౌరవ భవనం సంపూర్ణంగా ఉపయోగ పడాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణం కోసం సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు ఆర్యవైశ్యులందరూ కలిసి ఉంటేనే మీకు బలం.. సమైక్యంగా ఒక్కతాటిపై నడిస్తే అందరూ గౌరవిస్తారని స్పష్టం చేశారు ఆర్యవైశ్యులకు ఒక కార్పొరేషన్ పదవి ఇచ్చాం,కొడంగల్‌లో ఒక మున్సిపాలిటీలో ఆర్యవైశ్య కులానికి చైర్మన్ పదవి ఇచ్చామని గుర్తు చేశారురాజకీయాల్లో మీ వాటా మీరు తీసుకోవాలి. కలిసి కట్టుగా ఉన్నప్పుడు ఇది సాధ్యమవుతుందన్నారు

# ప్రకృతిని దైవంగా భావించి పూజించే సంస్కృతికి ప్రతీక వినాయక చవితి

**॥శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్। ప్రసన్నవదనం ధ్యాయేత్॥**



హిందువుల అత్యంత పవిత్రమైన పర్వదినాలలో వినాయక చవితి ఒకటి. ఈ రోజున శ్రీ విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించడంతో జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగిపోయి జ్ఞానం, ఐశ్వర్యం, శుభాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. పార్వతి పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడు భాద్రపదం శుక్ల చవితి నాడు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ఈ మాసంలోనే వినాయక చవితిని జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. ఏ కార్యం తలపెట్టిన వినాయకుని పూజతోనే మొదలు పెడతారు. గణపతిని చదువుల దేవుడిగా, జ్ఞానాన్ని ప్రసాదించే అధిపతిగా, తలపెట్టిన కార్యాలలో విఘ్నాలను తొలగించి సకల సంపదలు ఇచ్చే వినాయకుడిని పూజిస్తారు. అందుకే ఆయనను "విజ్ఞానాధిపతి" లేదా "విఘ్నాధిపతి" అని పిలుస్తారు.

### వినాయక నవరాత్రులు

గణపతి నవరాత్రుల మహోత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదు. ఇది భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రజా చైతన్యాన్ని, ఐక్యతను పెంపొందించడానికి ఉపయోగపడిన ఒక గొప్ప విప్లవాత్మక సామాజిక ఉద్యమం. ప్రాచీన కాలంలో వినాయక చవితి పూజలు ఇళ్లకే పరిమితమై, ఇళ్లలోనే భక్తి శ్రద్ధలతో జరుగుతుండేవి. శాతవాహనులు, రాష్ట్రకూటులు, విజయనగర రాజుల కాలం నుండి గణేష్ ఉత్సవాల ప్రస్తావన ఉన్నప్పటికీ, అందరూ ఇప్పట్లో వీధుల్లో గణపతిని ప్రతిష్ట చేసి గణపతి నవరాత్రులు జరుపుకోవడానికి ప్రధాన కారణం బ్రిటిష్ పాలనా కాలంలో చోటు చేసుకున్న పరిణామాలు.

1892 లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం హిందు సమావేశాలపై నిషేధాన్ని విధించింది. భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య తిలక్ భారత స్వాతంత్ర్యోద్యమానికి మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే చిన్న అవకాశాలను సైతం సద్వినియోగం చేసుకుంటు దేశవ్యాప్తంగా అందరినీ సంఘటితం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పూజా మందిరాల్లో జరిగే గణేశ పూజకు సామూహికమైన, సామాజికమైన, సార్వజనీనమైన ప్రాధాన్యత అందించడంతో గణేష్ నవరాత్రులకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందిఈ తొమ్మిది – పది రోజుల ఉత్సవాల కాలంలో విప్లవకారులు, స్వాతంత్ర్య సమరయోధులు రహస్యంగా సమావేశమై ప్రణాళికలు రచించుకోవడానికి వీలుపడింది. దీంతో బ్రిటిష్ గూఢచారులకు మండపాలో ఏం జరుగుతుందో కనిపెట్టడం కష్టమయ్యేది. తిలక్ స్థాపించిన కేసరి, మరాఠా వార్తాపత్రికల ద్వారా ఈ గణపతి నవరాత్రుల సందేశం మహారాష్ట్ర అంతటా మాత్రమే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాలకు వేగంగా వ్యాపించి ముంబై, పూణే, నాగపూర్ వంటి నగరాల్లో వేలాదిగా సార్వజనిక మండపాలు వెలిశాయి.స్వాతంత్రోద్యమంలో ఈ ఉత్సవాలు అందించిన చైతన్యం వెలకట్టలేనిది. ప్రజలలో జాతీయ సమైక్యతను, ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో గణపతి నవరాత్రులు కీలక పాత్ర పోషించాయి. తిలక్ ప్రారంభించిన ఈ సాంప్రదాయం భారతదేశ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిపోయింది. ముఖ్యంగా వినాయక చవితి పండగను 3 నుండి 11 రోజుల పాటు స్తోమతను బట్టి భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రధానంగా వినాయకుని పూజకు 21 రకాల ఆకులని ఉపయోగిస్తారు. వీటిలో ప్రతి ఆకుకు ప్రత్యేకమైన ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అలానే ఆవిరి పైన చేసే వంటకాలనే నైవేద్యంగా ఉపయోగిస్తారు. దీనికి కారణం భాద్రపద మాసం అంటే ఆగష్టు – సెప్టెంబర్ నెలలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా జలుబు, జ్వరం లాంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలి మనిషిలో వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. అందుకే వినాయకుని పూజకు ఉపయోగించే పత్రిలో జిల్లేడు, తులసి, మొదలైన ఆకులు ఔషధంగా ఉపయోగపడతాయి. అలానే ఆవిరి పైన వండిన ఆహారాలు ప్రసాదంగా తీసుకోవడం వాళ్ళ జీర్ణ వ్యస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే వినాయక చవితిని ఆగష్టు– సెప్టెంబర్ నెలల్లో జరుపుకోవడం విశేషం.

### వినాయక చవితి పూజలో 21 రకాల పత్రి (ఏకవింశతి పత్రి) విశిష్టత

భారతీయ సనాతన ధర్మంలో ప్రకృతిని దైవంగా భావించి పూజించడం ఒక అద్భుతమైన సాంప్రదాయం . వినాయక చవితి పండుగ రోజున విఘ్నేశ్వరుడి మట్టి విగ్రహాన్ని రకరకాల అడవి ఆకులతో పూజిస్తాము, దీనినే శాస్త్రోక్తంగా 'ఏకవింశతి పత్రి పూజ' అని పిలుస్తారు. సంస్కృతంలో 'ఏకవింశతి' అంటే 21 అని అర్థం. అంటే 21 రకాల ప్రత్యేకమైన పత్రులను (ఆకులను) సేకరించి, వాటితో వినాయకుడిని అర్చించడమే ఈ పూజ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.ఈ పత్రి పూజ వెనుక బలమైన ఆధ్యాత్మిక నమ్మకాలు ఉన్నాయి. పురాణాల ప్రకారం, గజాననుడిని పత్రాలతో పూజించడం వల్ల స్వామి త్వరగా ప్రసన్నుడవుతాడని నమ్మకం అలాగే, ఈ 21 రకాల ఆకులలో దాగి ఉండే ప్రత్యేక గుణాలు ఇంట్లోని నెగెటివ్ ఎనర్జీ, వాస్తు దోషాలను పూర్తిగా తొలగిస్తాయని భక్తుల విశ్వాసం. ప్రతి ఆకును స్వామి వారికి సమర్పించేటప్పుడు దానికి సంబంధించిన ప్రత్యేక నామాన్ని ఉచ్చరించడం వల్ల మానసిక ఏకాగ్రత, బుద్ధి వృద్ధి చెందుతాయని శాస్త్రాలు చెబుతున్నాయి. కేవలం ఆచారం కోసమే కాకుండా, ఈ ఔషధ ఆకులను వెతికి సేకరించే క్రమంలో మానవుడికి ప్రకృతితో ఉన్న అనుబంధం మరింత బలపడుతుందనేది పెద్దల నమ్మకం. వినాయక చవితి పండుగ వర్షాకాలం ప్రారంభంలో అంటే భాద్రపద మాసంలో వస్తుంది. ఈ సమయంలో వాతావరణంలో తేమ విపరీతంగా పెరిగిపోయి, రకరకాల బ్యాక్టీరియాలు, వైరస్, దోమలు వేగంగా వ్యాప్తి చెందుతాయి. దీనివల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మన పెద్దలు ఈ వర్షాకాలపు ఆరోగ్య సమస్యల నుండి సమాజాన్ని కాపాడటానికే వినాయక చవితి పూజలో 21 రకాల ప్రత్యేక ఔషధ ఆకులను తప్పనిసరి. చేయడం వెనుక దాగి ఉన్న వైజ్ఞానిక రహస్యాలు

### వాతావరణ శుద్ధి

పూజ కోసం మనం సేకరించే ఈ 21 రకాల పత్రులలో అత్యధిక భాగం బలమైన సుగంధ తైలాలు క్రిమిసంహారక గుణాలు కలిగిన ఆయుర్వేద మూలికలు. మనం ఈ ఆకులను తెచ్చి ఇళ్లలో ఉంచి పూజ చేయడం వల్ల, వాటి నుండి వెలువడే సహజ సిద్ధమైన గాలి మరియు సువాసన ఇల్లంతటా వ్యాపిస్తుంది. ఇది ఇంటి లోపల ఉండే చెడు వాయువులను, సూక్ష్మక్రిములను సహజ పద్ధతిలో నశింపజేసి గాలిని పూర్తిగా శుద్ధి చేస్తుంది.

### నిమజ్జనం వల్ల నీటి శుద్ధీకరణ

వినాయక చవితి పూజ ముగిసిన తర్వాత ఈ 21 రకాల ఆకులను, మట్టి వినాయక విగ్రహాన్ని స్థానిక నదులలో లేదా చెరువులలో నిమజ్జనం చేయడం ఒక సాంప్రదాయం . ఈ ప్రక్రియ వెనుక కూడా ఒక అద్భుతమైన రహస్యం దాగి ఉంది. వర్షాకాలంలో వరదల వల్ల నదులలోని, చెరువులలోని నీరు చాలా మలినంగా మారుతుంది. పూజలో ఉపయోగించిన జిల్లేడు, ఉత్తరేణి, మారేడు, తులసి, వావిలి వంటి ఔషధ ఆకులను నీటిలో కలపడం వల్ల, ఆ ఆకులలోని ఆల్కలాయిడ్స్ ఔషధ రసాయనాలు నీటిలో కరిగిపోతాయి. ఇది నీటిలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్, లార్వాలను సంహరించి నీటిని స్వచ్ఛంగా మారుస్తుంది. తద్వారా ఆ నీటిని తాగే జంతువులకు, ప్రజలకు ఎలాంటి అంటువ్యాధులు సోకకుండా ప్రకృతి కాపాడబడుతుంది.

### శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్। ప్రసన్నవదనం ధ్యాయేత్

హిందువుల అత్యంత పవిత్రమైన పర్వదినాలలో వినాయక చవితి ఒకటి. ఈ రోజున శ్రీ విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించడంతో జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగిపోయి జ్ఞానం, ఐశ్వర్యం, శుభాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. పార్వతి పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడు భాద్రపదం శుక్ల చవితి నాడు జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ఈ మాసంలోనే వినాయక చవితిని జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. ఏ కార్యం తలపెట్టిన వినాయకుని పూజతోనే మొదలు పెడతారు.

గణపతిని చదువుల దేవుడిగా, జ్ఞానాన్ని ప్రసాదించే అధిపతిగా, తలపెట్టిన కార్యాలలో విఘ్నాలను తొలగించి సకల సంపదలు ఇచ్చే వినాయకుడిని పూజిస్తారు. అందుకే ఆయనను "విజ్ఞానాధిపతి" లేదా "విఘ్నాధిపతి" అని పిలుస్తారు.

### వినాయక నవరాత్రులు

గణపతి నవరాత్రుల మహోత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదు. ఇది భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రజా చైతన్యాన్ని, ఐక్యతను పెంపొందించడానికి ఉపయోగపడిన ఒక గొప్ప విప్లవాత్మక సామాజిక ఉద్యమం. ప్రాచీన కాలంలో వినాయక చవితి పూజలు ఇళ్లకే పరిమితమై, ఇళ్లలోనే భక్తి శ్రద్ధలతో జరుగుతుండేవి. శాతవాహనులు, రాష్ట్రకూటులు, విజయనగర రాజుల కాలం నుండి గణేష్ ఉత్సవాల ప్రస్తావన ఉన్నప్పటికీ, అందరూ ఇప్పట్లో వీధుల్లో గణపతిని ప్రతిష్ట చేసి గణపతి నవరాత్రులు జరుపుకోవడానికి ప్రధాన కారణం బ్రిటిష్ పాలనా కాలంలో చోటు చేసుకున్న పరిణామాలు.

1892 లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం హిందు సమావేశాలపై నిషేధాన్ని విధించింది. భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య తిలక్ భారత స్వాతంత్ర్యోద్యమానికి మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే చిన్న అవకాశాలను సైతం సద్వినియోగం చేసుకుంటు దేశవ్యాప్తంగా అందరినీ సంఘటితం చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పూజా మందిరాల్లో జరిగే గణేశ పూజకు సామూహికమైన, సామాజికమైన, సార్వజనీనమైన ప్రాధాన్యత అందించడంతో గణేష్ నవరాత్రులకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది ఈ తొమ్మిది – పది రోజుల ఉత్సవాల కాలంలో విప్లవకారులు, స్వాతంత్ర్య సమరయోధులు రహస్యంగా సమావేశమై ప్రణాళికలు రచించుకోవడానికి వీలుపడింది. దీంతో బ్రిటిష్ గూఢచారులకు మండపాలో ఏం జరుగుతుందో కనిపెట్టడం కష్టమయ్యేది. తిలక్ స్థాపించిన కేసరి, మరాఠా వార్తాపత్రికల ద్వారా ఈ గణపతి నవరాత్రుల సందేశం మహారాష్ట్ర అంతటా మాత్రమే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాలకు వేగంగా వ్యాపించి ముంబై, పూణే, నాగపూర్ వంటి నగరాల్లో వేలాదిగా సార్వజనిక మండపాలు వెలిశాయి.స్వాతంత్రోద్యమంలో ఈ ఉత్సవాలు అందించిన చైతన్యం వెలకట్టలేనిది. ప్రజలలో జాతీయ సమైక్యతను, ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో గణపతి నవరాత్రులు కీలక పాత్ర పోషించాయి. తిలక్ ప్రారంభించిన ఈ సాంప్రదాయం భారతదేశ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిపోయింది. ముఖ్యంగా వినాయక చవితి పండగను 3 నుండి 11 రోజుల పాటు స్తోమతను బట్టి భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రధానంగా వినాయకుని పూజకు 21 రకాల ఆకులని ఉపయోగిస్తారు. వీటిలో ప్రతి ఆకుకు ప్రత్యేకమైన ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అలానే ఆవిరి పైన చేసే వంటకాలనే నైవేద్యంగా ఉపయోగిస్తారు. దీనికి కారణం భాద్రపద మాసం అంటే ఆగష్టు – సెప్టెంబర్ నెలలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా జలుబు, జ్వరం లాంటి వ్యాధులు ఎక్కువగా ప్రబలి మనిషిలో వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. అందుకే వినాయకుని పూజకు ఉపయోగించే పత్రిలో జిల్లేడు, తులసి, మొదలైన ఆకులు ఔషధంగా ఉపయోగపడతాయి. అలానే ఆవిరి పైన వండిన ఆహారాలు ప్రసాదంగా తీసుకోవడం వాళ్ళ జీర్ణ వ్యస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అందుకే వినాయక చవితిని ఆగష్టు– సెప్టెంబర్ నెలల్లో జరుపుకోవడం విశేషం.

### వినాయక చవితి పూజలో 21 రకాల పత్రి (ఏకవింశతి పత్రి) విశిష్టత

భారతీయ సనాతన ధర్మంలో ప్రకృతిని దైవంగా భావించి పూజించడం ఒక అద్భుతమైన సాంప్రదాయం . వినాయక చవితి పండుగ రోజున విఘ్నేశ్వరుడి మట్టి విగ్రహాన్ని రకరకాల అడవి ఆకులతో పూజిస్తాము, దీనినే శాస్త్రోక్తంగా 'ఏకవింశతి పత్రి పూజ' అని పిలుస్తారు. సంస్కృతంలో 'ఏకవింశతి' అంటే 21 అని అర్థం. అంటే 21 రకాల ప్రత్యేకమైన పత్రులను (ఆకులను) సేకరించి, వాటితో వినాయకుడిని అర్చించడమే ఈ పూజ యొక్క ముఖ్య ఉద్దేశ్యం.ఈ పత్రి పూజ వెనుక బలమైన ఆధ్యాత్మిక నమ్మకాలు ఉన్నాయి. పురాణాల ప్రకారం, గజాననుడిని పత్రాలతో పూజించడం వల్ల స్వామి త్వరగా ప్రసన్నుడవుతాడని నమ్మకం అలాగే, ఈ 21 రకాల ఆకులలో దాగి ఉండే ప్రత్యేక గుణాలు ఇంట్లోని నెగెటివ్ ఎనర్జీ, వాస్తు దోషాలను పూర్తిగా తొలగిస్తాయని భక్తుల విశ్వాసం. ప్రతి ఆకును స్వామి వారికి సమర్పించేటప్పుడు దానికి సంబంధించిన ప్రత్యేక నామాన్ని ఉచ్చరించడం వల్ల మానసిక ఏకాగ్రత, బుద్ధి వృద్ధి చెందుతాయని శాస్త్రాలు చెబుతున్నాయి. కేవలం ఆచారం కోసమే కాకుండా, ఈ ఔషధ ఆకులను వెతికి సేకరించే క్రమంలో మానవుడికి ప్రకృతితో ఉన్న అనుబంధం మరింత బలపడుతుందనేది పెద్దల నమ్మకం.

### నిమజ్జనం వల్ల నీటి శుద్ధీకరణ

వినాయక చవితి పూజ ముగిసిన తర్వాత ఈ 21 రకాల ఆకులను, మట్టి వినాయక విగ్రహాన్ని స్థానిక నదులలో లేదా చెరువులలో నిమజ్జనం చేయడం ఒక సాంప్రదాయం . ఈ ప్రక్రియ వెనుక కూడా ఒక అద్భుతమైన రహస్యం దాగి ఉంది. వర్షాకాలంలో వరదల వల్ల నదులలోని, చెరువులలోని నీరు చాలా మలినంగా మారుతుంది. పూజలో ఉపయోగించిన జిల్లేడు, ఉత్తరేణి, మారేడు, తులసి, వావిలి వంటి ఔషధ ఆకులను నీటిలో కలపడం వల్ల, ఆ ఆకులలోని ఆల్కలాయిడ్స్ ఔషధ రసాయనాలు నీటిలో కరిగిపోతాయి. ఇది నీటిలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్, లార్వాలను సంహరించి నీటిని స్వచ్ఛంగా మారుస్తుంది. తద్వారా ఆ నీటిని తాగే జంతువులకు, ప్రజలకు ఎలాంటి అంటువ్యాధులు సోకకుండా ప్రకృతి కాపాడబడుతుంది.



వినాయక చవితి శుభాకాంక్షలతో
రవికుమార్ సంతోజు
బడంగ్ పేట్. హైదరాబాద్

## వెలిగొండను సందర్శించిన గుంటూరు పశ్చిమ టీడీపీ శ్రేణులు

**- 10 బస్సుల్లో 450 మంది నాయకులు, కార్యకర్తలు**

**- ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆధ్వర్యంలో పర్యటన**



గుంటూరు(ప్రశ్న న్యూస్) గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ శ్రేణులు వెలిగొండ ప్రాజెక్టు, శ్రీశైలం క్షేత్రాన్ని ఆదివారం సందర్శించాయి. ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆధ్వర్యంలో 10 బస్సుల్లో సుమారు 450 మంది నాయకులు, కార్యకర్తలు పర్యటనకు వెళ్లారు. శ్రీనివాసరావుపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆమె జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన 'ఇంటింటికి కూటమి ప్రభుత్వం--సంక్షేమ విజయాలు' కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ప్రోత్సాహకంగా ఈ పర్యటన ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**ప్రాజెక్టు నిర్మాణ పరిశీలన** వెలిగొండ ప్రాజెక్టును సందర్శించిన టీడీపీ శ్రేణులు ప్రధాన టన్నెల్ ప్రాంతం, నీటి ప్రవాహ మార్గాలు, ఫీడర్ కాలువలు, ప్రధాన కాలువ వ్యవస్థను పరిశీలించారు. కరువు ప్రాంతాలకు నీటిని అందించే ప్రాజెక్టు నిర్మాణం, నీటి ప్రవాహంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం శ్రీశైలం చేరుకుని భ్రమరాంబ మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు.

**కార్యకర్తల్లో ఉత్సాహం** వెలిగొండ ప్రాజెక్టును ప్రత్యక్షంగా సందర్శించడం ద్వారా రాష్ట్రంలో చేపట్టిన భారీ నీటిపారుదల ప్రాజెక్టుల ప్రాధాన్యాన్ని తెలుసుకునే అవకాశం లభించిందని పర్యటనలో పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ పర్యటన తమలో మరింత ఉత్సాహాన్ని నింపిందని, పార్టీ బలోపేతానికి రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని పేర్కొన్నారు.

## వెలగపండుపై 720 సూక్ష్మ వినాయకులు

**- మూడు గంటల్లో మైక్రో బ్రష్‌తో చిత్రించిన :కళారత్న కోటేష్**



**నంద్యాల(ప్రశ్న న్యూస్)** చిన్న వెలగపండు.. అందులో ఏకంగా 720 సూక్ష్మ వినాయకుల చిత్రాలు.. మైక్రో బ్రష్‌తో కేవలం మూడు గంటల్లో వీటిని చిత్రించి ప్రముఖ చిత్రకారుడు, కళారత్న చింతలపల్లె కోటేష్ అబ్బురపరిచారు. వినాయక చవితి సందర్భంగా వినూత్నంగా ఈ కళాఖండాన్ని రూపొందించారు.

వెలగపండు చుట్టూ నల్లరంగుతో వివిధ రూపాల్లో గణనాథుడి సూక్ష్మ చిత్రాలను ఆయన తీర్చిదిద్దారు. అభయముద్రలో గణేశుడు, మూషిక వాహనంపై వినాయకుడు, త్రిముఖ గణపతి, నాట్య భంగిమలో గణనాథుడు, ఓంకార ఆకారంలోని గణపతి, శంఖు ఆకారంలో వినాయకుడు, కాణిపాకం గణపతి తదితర రూపాలను అతి సూక్ష్మంగా చిత్రించారు.

**భక్తితో ఏటా ప్రత్యేక చిత్రాలు** వినాయక చవితి సందర్భంగా ఏటా గణేశుడిపై ప్రత్యేక చిత్రాలను రూపొందిస్తున్నట్లు కోటేష్ తెలిపారు. గణేశునికి వెలగపండు ఇష్టమైనదని, వినాయక చవితి పూజలో పూలు, పండ్లతో పాటు వెలగపండును సమర్పించే సంప్రదాయం ఉందని పేర్కొన్నారు. అందుకే ఈసారి స్వామికి ఇష్టమైన వెలగపండుపై 720 సూక్ష్మ వినాయకులను చిత్రించినట్లు చెప్పారు.గణపతి, గజానన, గణేశ, విఘ్నేశ్వర, లంబోదర, ఏకదంత, మహాకాయ, వక్రతుండ, బొజ్జ గణపయ్య వంటి అనేక నామాలతో స్వామిని భక్తులు కొలుస్తారని తెలిపారు. ప్రతి పేరుకు ప్రత్యేకమైన అర్థం, ప్రాధాన్యం ఉందన్నారు. ఏ పూజ చేసినా, ఏ శుభకార్యం ప్రారంభించినా ముందుగా గణేశుడిని పూజించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు.

**మూడు గంటల్లో పూర్తి** మైక్రో బ్రష్‌ను ఉపయోగించి నల్లరంగుతో వెలగపండుపై 720 గణేశ రూపాలను మూడు గంటల వ్యవధిలో పూర్తి చేసినట్లు కోటేష్ వివరించారు. గణనాథుడిపై ఉన్న భక్తితోనే ఇలాంటి సూక్ష్మ చిత్రాలను రూపొందిస్తున్నానని తెలిపారు.వినాయక చవితి సందర్భంగా భక్తులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. గణేశుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## పర్యావరణ పరిరక్షణకు లయన్స్ క్లబ్ వినూత్న సేవా కార్యక్రమం

**- గజ్వేల్‌లో ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ**




**గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో లయన్స్ క్లబ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్.సి. రాజమౌళి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ సభ్యులు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు బదులుగా మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం మంచి కార్యక్రమమని కొనియాడారు.

ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలని, వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను వినియోగించి పర్యావరణాన్ని కాపాడేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.సి. సంతోష్, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ గుడాల రాధాకృష్ణ, లయన్ టీచర్ సంతోష్, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ దుబకుంట లక్ష్మణ్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు, ద్వారక వెంచర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాదాసును పరామర్శించిన ఎర్రోళ్ల శ్రీనివాస్

**- ప్రతిపక్ష గొంతుకను అణచడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు : ఎర్రోళ్ల శ్రీనివాస్**



**గజ్వేల్ ( ప్రశ్న న్యూస్)** ఇటీవల మర్కుక్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో గాయపడి, పోలీసుల నిర్బంధానికి గురైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌ను ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆదివారం అహ్మదీపూర్‌లో పరామర్శించారు.ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎర్రోళ్ల శ్రీనివాస్.. మర్కుక్‌లో జరిగిన ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, ఎన్నికల హామీల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, బీఆర్ఎస్ శ్రేణులపై జరుగుతున్న అణచివేత వైఖరిపై నాయకులు చర్చించారు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిది కాదని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లోకి మరింత బలంగా వెళ్లాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని వారు అన్నారు. గత పదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు సాగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్, రమేష్ గౌడ్, అహ్మద్, నిజామొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్‌లో చెత్త.. నాగారం సిద్ధి వినాయక వైన్స్ వద్ద ఘర్షణ

**- బీర్ బాటిల్‌లో చెత్త కనిపించడంతో కస్టమర్ల ఆగ్రహం.. వైన్స్ యాజమాన్యాన్ని నిలదీత**




ఘట్కేసర్( ప్రజా ప్రశ్న) ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ సత్యనారాయణ కాలనీలో ఉన్న సిద్ధి వినాయక వైన్స్ వద్ద బీర్‌లో చెత్త కనిపించిందంటూ కస్టమర్లు ఆందోళన వ్యక్తం చేసిన ఘటన చర్చనీయాంశంగా మారింది.కస్టమర్ల వివరాల ప్రకారం.. వైన్స్‌లో కొనుగోలు చేసిన బీర్ బాటిల్‌లో చెత్త ఉన్నట్లు గమనించిన మందుబాబులు విషయాన్ని వైన్స్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. బీర్‌లో చెత్త ఎలా వచ్చిందని ప్రశ్నించగా, తమకు ఎలాంటి సంబంధం లేదని, కంపెనీని సంప్రదించుకోవాలని యాజమాన్యం సమాధానం ఇచ్చినట్లు కస్టమర్లు ఆరోపిస్తున్నారు.దీంతో బీర్ కొనుగోలు చేసిన వ్యక్తికి, వైన్స్ యాజమాన్యానికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మాటామాటా పెరగడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి, ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లు సమాచారం.

### నాణ్యతపై ఎక్సైజ్ శాఖ దృష్టి సారించాలి

మద్యం నాణ్యతపై కస్టమర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీర్ వంటి ప్యాకేజ్డ్ మద్యం ఉత్పత్తుల్లో నాణ్యతా లోపాలు ఉన్నాయా అనే అంశంపై ఎక్సైజ్ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని వారు కోరుతున్నారు.మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంపైనే కాకుండా, వినియోగదారులకు అందుతున్న మద్యం నాణ్యతపైనా అధికారులు దృష్టి సారించాలని కస్టమర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. నాణ్యత ప్రమాణాలను పాటించని ఉత్పత్తులపై సంబంధిత శాఖలు విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఆయుధాలతో బెదిరించి దోపిడీ.. ఐదుగురు అరెస్ట్

**- కారు కొనుగోలు పేరుతో ఫార్మ్‌హౌస్‌కు రప్పించి దాడి**

**- పిస్టల్, కత్తితో బెదిరించి నగదు, ఐఫోన్, ఖరీదైన వాచ్‌లు, మెర్సిడెస్ బెంజ్ అపహరణ**



**కీసర(ప్రశ్న న్యూస్)** కారు కొనుగోలు చేస్తామని నమ్మించి బాధితులను నిర్మానుష్య ప్రదేశంలోని ఫార్మ్‌హౌస్‌కు రప్పించి, ఆయుధాలతో బెదిరించి దోపిడీకి పాల్పడిన ఐదుగురు నిందితులను కీసర పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం బాధితుల వద్ద ఉన్న నగదు, ఐఫోన్, బంగారు గొలుసు, టిసట్ , కాసియో వాచ్‌లు, మెర్సిడ్స్ బెంజ్ కారును బలవంతంగా తీసుకెళ్లినట్లు వెల్లడైంది. బాధితులను తమ వాహనంలో ఎక్కించుకుని నాగారం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రాత్రి సమయంలో వదిలివేసినట్లు పోలీసులు తెలిపారు.అంతేకాకుండా సెప్టెంబర్ 11న ఏ 1 బాధితుడికి ఫోన్ చేసి, అతని మొబైల్‌లోని వ్యక్తిగత ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరిస్తూ రూ.1.50 లక్షలు డిమాండ్ చేసినట్లు దర్యాప్తులో తేలింది.ఐదుగురు అరెస్ట్.. ఆయుధాలు, వస్తువులు స్వాధీనంసెప్టెంబర్ 13న బోగారం క్రాస్‌రోడ్స్ వద్ద నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుల నుంచి ఎయిర్ పిస్టల్, కత్తి, ఐఫోన్, టిసట్ , క్యాషియో వాచ్‌లు, వాహనాలు తదితరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి** వాహనాల కొనుగోలు, విక్రయాల సమయంలో అపరిచితులను పూర్తిగా నమ్మవద్దని, వాహన పత్రాలు, యాజమాన్య వివరాలు, లావాదేవీలను పూర్తిగా ధృవీకరించుకోవాలని కీసర పోలీసులు సూచించారు. నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని, ఆయుధాలతో బెదిరింపులు లేదా వ్యక్తిగత ఫొటోలు సోషల్ మీడియాలో పెడతామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కేసు దర్యాప్తు ఏసీపీ ఎస్. చక్రపాణి పర్యవేక్షణలో కీసర ఇన్‌స్పెక్టర్ ఎ. ఆంజనేయులు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బిక్కి రమేష్, ఎస్ఐలు బీ. నాగరాజు, వీ. వెంకటరెడ్డి, కె. శ్రీనివాస్, కీసర పోలీస్ సిబ్బంది సహకారంతో కొనసాగింది. నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేసి, ఆయుధాలు, దోపిడీకి గురైన ఆస్తిలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.ఇది పత్రికకు సరిపోయేలా కుదించి, ప్రధానంగా "కారు కొనుగోలు పేరుతో ఫార్మ్‌హౌస్‌కు రప్పించి దోపిడీ" అంశాన్ని హైలైట్ చేశాను.

## కీసర ఔటర్ రింగ్ రోడ్డుపై వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- లారీని ఢీకొన్న కారు.. డ్రైవర్ అక్కడికక్కడే మృతి**



**కీసర( ప్రశ్న న్యూస్)** కీసర ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ నంబర్ 8 సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సుమారు ఉదయం 11 గంటల సమయంలో షామీర్‌పేట్ నుంచి పెద్ద అంబర్‌పేట్ వైపు వెళ్తున్న మహీంద్రా ఎక్స్ యు వి 700 కారు ఓవర్ స్పీడ్ తో లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ అలేటి శిరీష్ కుమార్ (38) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు వనస్థలిపురం ఫేజ్-1 కాంప్లెక్స్‌లో నివాసం ఉంటూ సీసీటీవీ కెమెరా డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రమాదానికి గురైన కారు నంబర్ టీస్ 07జేవై 3123, లారీ నంబర్ టీజీ 07 డబ్ల్యూ 1296గా పోలీసులు గుర్తించారు. ఘటనపై కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## వినాయక చవితి సందర్భంగా 1500 మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ




ఘట్కేసర్( ప్రశ్న న్యూస్) వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగారం మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. సుమారు 1500 మట్టి గణేష్ విగ్రహాలను నాగారం, శిల్పనగర్ మరియు రాంపల్లి విలేజ్ ప్రాంతాల్లో ప్రజలకు ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ హాజరయ్యారు. అలాగే మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, గూడూరు ఆంజనేయులు గౌడ్, కృష్ణారెడ్డి, అన్నం రాజు సురేష్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ ప్రెసిడెంట్ వెంకట్తో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌకుట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్ఠించి, వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా జరుపుకోవాలని కోరారు. మట్టి విగ్రహాల వినియోగం ద్వారా చెరువులు, నీటి వనరులు కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.

## విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవానికి ఘన ఆహ్వానం

**- హరీశ్‌రావు, రోజా రాధాకృష్ణ శర్మలకు ఆహ్వాన పత్రిక అందజేత**



**గజ్వేల్ ( ప్రశ్న న్యూస్)** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ విశ్వకర్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, అలాగే మాజీ జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మలకు కమిటీ సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొక్కొండ శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షులు గడియారం స్వామిచారి, ప్రధాన కార్యదర్శి అరునోజు లక్ష్మీనర్సింహాచారి, ప్రచార కార్యదర్శి అరునోజి శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.అలాగే మనుమయ సంఘం అధ్యక్షులు గడియారం వెంకటాచారి, ఉపాధ్యక్షులు గడియారం వెంకటేశం చారి, ప్రధాన కార్యదర్శి ముత్యాల విఠలాచారి, అరునోజి వెంకటేష్‌చారి (వార్త విలేకరి), ఇటికాల లక్ష్మణ్‌చారి (విజయక్రాంతి విలేకరి), రంగంపేట రవిచారి, ప్రజ్ఞాపూర్ నర్సింహాచారి, జనగామ చంద్రమౌళి, గడియారం రాజేశ్వర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా వినాయక విగ్రహాల పంపిణీ





**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి మండలంలోని భీమారం గ్రామమందు 300లా వినాయకచవితి విగ్రహాలను కమిటీ సభ్యులకు ఉచితంగా అందజేసిన చెరుకూరువిక్రమ్ నాయుడు చెరుకూరువిక్రమ్ నాయుడు మాట్లాడుతూ సేవాదృక్పడంతో తాను పదిసంవత్సరాలుగా ఉమ్మడి చిత్తూరుజిల్లా నెల్లూరుజిల్లాలో వినాయకచవితి వేడుకలు నిర్వహించుకోనే వినాయక చవితి నిర్వహించుకొనే కమిటీ సభ్యులకు వినాయకుని విగ్రహాలను ఉచితంగా అందజేస్తామని ప్రతి ఏడాది 300లా వినాయకచవితి విగ్రహాలను కమిటీ సభ్యులకు ఉచితంగా ఇస్తున్నామని తెలియజేశారు ప్రతి ఒక్కరు ప్రశాంతపు వాతావరణంలో వేడుకులు నిర్వహించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విక్రమనాయుడు ,గురవయ్యనాయుడు .చెంచయ్య నాయుడు ,నాగరాజు రెడ్డి ,సురేంద్ర యాదవ్ ,డి.వి రమణ,అనిల్ శ్రీనివాస్ ,సురేష్ ,తేజ ,తదితరులు పాల్గొన్నారు.

## 'మాతృభూమి'తో వస్తున్న

# సల్మాన్ ఖాన్



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తయ్యాయి. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నుంచి గ్రీన్ సిగ్నల్ లభించిన వెంటనే థియేట్రికల్ విడుదల తేదీని ప్రకటించాలని నిర్మాతలు యోచిస్తున్నారు. 2020 జూన్ 15న గల్వాన్ లోయలో భారత్–చైనా సైనికుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణల నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించారు. వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వద్ద కుదిరిన ఒప్పందాన్ని అమలు చేసే క్రమంలో వీరమరణం పొందిన 16వ బిహార్ రెజిమెంట్‌కు చెందిన కల్నల్ సంతోష్ బాబు పాత్రలో సల్మాన్ ఖాన్ కనిపించనున్నారు. అపూర్వ లఖియా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సల్మాన్ ఖాన్ ఫిలిమ్స్ పతాకంపై నిర్మించారు. ఇందులో చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించగా, తొలుత ఈ సినిమాకు 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' అనే టైటిల్‌ను పరిశీలించారు. "మాతృభూమి చిత్రం దాదాపు సిద్ధమైంది. ప్రస్తుతం కొన్ని వీఎఫ్ఎక్స్ పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. సీబీఎఫ్‌సీతో పాటు ఇతర సంబంధిత విభాగాలు సినిమాను వీక్షించిన తర్వాత, నిర్మాతలు అధికారికంగా విడుదల తేదీని వెల్లడిస్తారు" అని చిత్ర బృందానికి చెందిన సభ్యుడొకరు తెలిపారు. ప్రస్తుతం ఈ చిత్రం ఇంకా సెన్సార్ బోర్డు ప్రక్రియకు వెళ్లాల్సి ఉంది. ఈ సినిమాతో పాటు, సల్మాన్ ఖాన్ తెలుగు దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో 'ఎస్‌వీసీ 63' చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తోంది. అలాగే, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో ఒక థ్రిల్లర్ ప్రాజెక్ట్‌తో పాటు 'బిగ్ బాస్ 20' హోస్ట్‌గా కూడా ఆయన బిజీగా గడుపుతున్నారు.

# 'రణబాలి'కి స్ఫూర్తి నాటి ఆకలి పోరాటమేనా?



అది 1870ల మధ్యకాలం. బ్రిటీష్ పాలకుల అనుచిత నిర్ణయాల వల్ల దక్షిణభారతాన్ని మహాకరువు కుదిపివేసింది. ఆకలి బాధతో దాదాపుగా 80లక్షల మంది అసువులు బాసిన చీకటి చరిత్ర అది. అందుకే ఆ మహాకరువుని 'డొక్కల కరువు'గా కొందరు కవులు అభివర్ణించారు. ప్రజల అవసరాల కంటే అదాయ సేకరణే పరమావధిగా భావించిన బ్రిటీష్ పాలకులు, ప్రజల సంక్షేమార్థం విడుదల చేయాల్సిన నిధుల వ్యయాన్ని తగ్గిస్తూ తీసుకున్న కఠినమైన నిర్ణయం వల్ల మద్రాస్ ప్రెసిడెన్సీ తీవ్ర పేదరికంతో అతలాకుతలమైంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం ఈ విపత్తును తీవ్రంగా ఎదుర్కొన్నది. ఈ ఆకలి కేకల నుంచి తిరుగుబాటు మొదలైంది. బ్రిటీష్ దొరలు నిల్వ చేసిన ధాన్యాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరిగాయి. పన్నుల వసూళ్లను సైతం తిరుగుబాటు దారులు అడ్డుకున్నారు. ఈ ప్రజాపోరాటంలో అసువులు బాసిన మహావీరుల కథలు జానపద వీరగాథలుగా ప్రసిద్ధికెక్కాయి. ఆ మహావీరుల్లో ఒకరైన యోధుని స్ఫూర్తితోనే 'రణబాలి' సినిమా తెరకెక్కుతున్నట్టు సినీవర్గాల సమాచారం. మరి ఇందులో నిజానిజాలు తెలియాలంటే అక్టోబర్ 16 వరకూ ఆగాల్సిందే. ఎందుకంటే.. ఈ సినిమా విడుదలయ్యే ఆ రోజే. ప్రజాపోరాటయోధుడు 'రణబాలి'గా విజయ్ దేవరకొండ నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయిక. రాహుల్ సంకృత్యాన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీమేకర్స్ భారీ వ్యయంతో నిర్మిస్తున్న ఈ చారిత్రాత్మక పాన్ ఇండియా చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి.

# కష్టానికి తగిన ప్రతిఫలం



"మండాడి' సినిమా విషయంలో మా నమ్మకం నిజమైంది. ప్రతీ కేంద్రంలో హౌస్‌ఫుల్స్ అవుతున్నాయి. ఈ ఏడాదిలో ఈ సినిమా కూడా మా సంస్థకు ఓ బిగ్గెస్ట్ హిట్. టీమ్ పడిన కష్టానికి ప్రతిఫలం దక్కింది' అన్నారు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు వై.రవిశంకర్, నవీన్ యెర్నేని. ఇటీవల విడుదలైన 'మండాడి' చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ థియేట్రికల్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. సూరి, సుహాస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి మదిమారన్ పుగళేంది దర్శకుడు.ఎల్రెడ్ కుమార్ నిర్మాత. ఈ సందర్భంగా శనివారం సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సినిమా చూసిన మొదటి రోజే బ్లాక్‌బస్టర్ హిట్ అని నిర్మాత నవీన్‌గారు చెప్పారని, ఆయన అంచనాలు నిజమయ్యాయని హీరో సుహాస్ అన్నారు. ఈ సినిమా విషయంలో డిస్ట్రిబ్యూటర్లందరూ హ్యాపీగా ఉన్నారని నిర్మాత ఎల్రెడ్ కుమార్ చెప్పారు. మూడో రోజు వంద స్క్రీన్లు పెంచామని మైత్రీ శశి పేర్కొన్నారు.

# ఎం.ఎస్.సుబ్బులక్ష్మి బయోపిక్ కోసం ప్రత్యేక శిక్షణ

కర్ణాటక సంగీత విద్వాంసురాలు, భారతరత్న ఎం.ఎస్.సుబ్బులక్ష్మి



జీవిత కథ వెండితెర దృశ్యమానం కాబోతున్న విషయం తెలిసిందే. ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పాత్రలో రష్మిక మందన్న నటించనుంది. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ నిర్మించనుంది. తాజా సమాచారం ప్రకారం ఈ నెల 16న ఎం.ఎస్.సుబ్బులక్ష్మి జయంతిని పురస్కరించుకొని ఈ చిత్రాన్ని ప్రారంభించబోతున్నట్లు తెలిసింది. అదే రోజు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పాత్రలో రష్మిక మందన్న స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేస్తారని చెబుతున్నారు. ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పాత్ర కోసం రష్మిక మందన్న ప్రత్యేక శిక్షణ తీసుకోనుందని తెలిసింది. దిగ్గజ కళాకారిణిగా కీర్తిగడించిన ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పాత్ర చిత్రణ విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ప్రతి అంశంలో ప్రామాణికతను పాటిస్తూ చిత్రాన్ని తెరకెక్కించాలన్నది దర్శకనిర్మాతల సంకల్పమని అంటున్నారు. ఈ నేపథ్యంలో కర్ణాటక సంగీత కళాకారిణిలతో కలిసి స్పెషల్ వర్క్‌షాప్‌ను కూడా నిర్వహించబోతున్నారని సమాచారం. ఈ శిక్షణ తర్వాతే రెగ్యులర్ షూటింగ్‌ను మొదలుపెట్టే యోచనలో చిత్రబృందం ఉందని తెలిసింది. తెలుగులో తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని వివిధ భారతీయ భాషల్లో విడుదల చేయబోతున్నారు.

## థియేటర్లలో రికార్డులు..

# ఓటీటీలోకి వచ్చేస్తున్న రవితేజ 'ఇరుముడి'



మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు శివ నిర్వాణ కాంబినేషన్‌లో వచ్చిన ఎమోషనల్ డ్రామా 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఆగస్టు 21న విడుదలైన ఈ చిత్రం, అంచనాలను మించి భారీ వసూళ్లను సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న ఈ చిత్రం, ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ వేదికగా సెప్టెంబర్ 18 నుంచి 'ఇరుముడి' అందుబాటులోకి రానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'ఇరుముడి' బాక్సాఫీస్ ప్రయాణం టాలీవుడ్‌లో సరికొత్త రికార్డులు సృష్టించింది. సుమారు రూ.40 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం, ప్రపంచవ్యాప్తంగా రూ.225 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. పెట్టుబడిపై నాలుగైదు రెట్ల లాభాలతో రూ.100 కోట్లకు పైగా నెట్ ప్రాఫిట్ సాధించిన చిత్రంగా చరిత్రకెక్కింది. ముఖ్యంగా నైజాం ఏరియాలో ఈ సినిమా కలెక్షన్ల సునామీ సృష్టించింది. ఈ ప్రాంతంలో రూ.53 కోట్లకు పైగా షేర్ రాబట్టడం రవితేజ కెరీర్‌లోనే ఆల్‌టైమ్ రికార్డు. రొటీన్ మాస్ సినిమాలకు భిన్నంగా, కుటుంబ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో ఈ చిత్రం ఘనవిజయం సాధించింది. రవితేజలోని నటుడిని కొత్త కోణంలో ఆవిష్కరించడంలో దర్శకుడు శివ నిర్వాణ విజయం సాధించారు. తండ్రీకూతుళ్ల మధ్య ఉన్న గాఢమైన అనుబంధానికి అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని జోడించి ఆయన రాసుకున్న కథ ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేసింది. యాక్షన్, భక్తి, కుటుంబ సెంటిమెంట్ అంశాలు సమపాళ్లలో ఉండటంతో 'ఇరుముడి' అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంది. థియేటర్లలో చూడలేకపోయిన ప్రేక్షకులు, అలాగే మరోసారి ఈ ఎమోషనల్ జర్నీని కుటుంబంతో కలిసి చూడాలనుకునే వారి కోసం ఈ డిజిటల్ రిలీజ్ మంచి అవకాశం కల్పిస్తోంది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లోనూ సెప్టెంబర్ 18 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది. థియేటర్లలో ప్రభంజనం సృష్టించిన ఈ సినిమా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా అదే స్థాయిలో ఆదరణ పొందుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

# ఏడుగురు మహిళల 'హ్యాపీ జర్నీ'



అన్నపూర్ణమ్మ, ఆమని, ఝాన్సీ, పాయల్ రాధాకృష్ణ, జినీషా అలిశెట్టి, రూపా శ్రీనివాస్, సునైనా ప్రధాన పాత్రలు పోషిస్తున్న విభిన్న కథాచిత్రం 'హ్యాపీ జర్నీ'. అభిరామ్ నాయుడు దర్శకుడు. బాలాజీ గుత్తా, కౌశిక్‌రెడ్డి నిర్మాతలు. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ శనివారం హైదరాబాద్‌లో జరిగింది. దర్శకుడు అభిరామ్ నాయుడు మాట్లాడుతూ 'విభిన్న నేపథ్యాల నుంచి వచ్చిన ఏడుగురు స్త్రీల కథ ఇది. బంధాల విలువను తెలియజేసేలా ఈ కథ ఉంటుంది. ఇది అందరి కథ. సినిమా అంతా ఫన్‌గా ఉంటుంది. చివర్లో మంచి పాయింట్ ఉంటుంది' అని తెలిపారు.

# ఎన్టీఆర్ 'డ్రాగన్'లో అదిరిపోయే ఇంటర్వెల్ ఫైట్..

## రెండు వారాల పాటు భారీ యాక్షన్ షూట్!



యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాస్ యాక్షన్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'డ్రాగన్' సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో మొదటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై భారీ హైప్ ఉంది. ఇప్పటివరకు సినిమా నుంచి వచ్చే ప్రతి చిన్న అప్‌డేట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం సినీ వర్గాల్లో చర్చకు వస్తోంది. సినిమాలో కీలకమైన ఇంటర్వెల్ యాక్షన్ ఎపిసోడ్‌ను భారీ స్థాయిలో చిత్రీకరించేందుకు మేకర్స్ ప్రత్యేకంగా ఓ భారీ సెట్‌ను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. 'డ్రాగన్' సినిమాలో ఇంటర్వెల్ సీక్వెన్స్‌కు చాలా ప్రాధాన్యత ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే సాధారణ లొకేషన్‌లో కాకుండా ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించి యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు చిత్రబృందం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ సెట్‌లో దాదాపు రెండు వారాల పాటు వరుసగా యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరగనుందని సమాచారం. ముఖ్యంగా ఎన్టీఆర్‌ను మాస్ యాక్షన్ అవతార్‌లో చూపించేలా ఈ ఎపిసోడ్‌ను రూపొందిస్తున్నట్లు టాక్. ఈ భారీ యాక్షన్ బ్లాక్‌కు ప్రముఖ స్టంట్ డైరెక్టర్ పీటర్ హెయిన్ నేతృత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఆయన పర్యవేక్షణలో ఎన్టీఆర్‌పై కీలకమైన ఫైట్స్‌ను చిత్రీకరించనున్నారని సమాచారం. ప్రశాంత్ నీల్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలకు ప్రత్యేకమైన శైలి ఉంటుందనే విషయం తెలిసిందే. అలాంటి దర్శకుడితో ఎన్టీఆర్ వంటి పవర్‌ఫుల్ పెర్ఫార్మర్ కలవడంతో ఈ యాక్షన్ ఎపిసోడ్ ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో మరింత పెరుగుతోంది. వచ్చే నెల చివరి వారంలో ఈ భారీ సెట్‌లో షూటింగ్ ప్రారంభించే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక ఎన్టీఆర్ ఇటీవల అనూహ్యంగా గాయపడిన విషయం తెలిసిందే. ఆ గాయానికి విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం తారక్ వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారని తెలుస్తోంది. పూర్తిగా కోలుకున్న తర్వాతే షూటింగ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. దీంతో రాబోయే షెడ్యూల్స్‌ను ఎన్టీఆర్ ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా చిత్రబృందం ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. డ్రాగన్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను పూర్తిగా రంగులమయంగా, వైవిధ్యమైన విజువల్ టోన్‌లో చూపించనున్నారని టాక్ వినిపిస్తోంది.

# లోకేశ్ కనగరాజ్ ఔట్..

## అమీర్ ఖాన్ సూపర్ హీరో ఫిల్మ్‌పై క్రేజీ టాక్..!



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు లోకేశ్ కనగరాజ్. ఈ మల్టీ టాలెంటెడ్ డైరెక్టర్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ అమీర్ ఖాన్‌తో ఓ సూపర్ హీరో ఫిల్మ్ సినిమా చేసేందుకు ప్లాన్ చేశాడు. అయితే సృజనాత్మక విభేదాల కారణంగా ఈ ప్రాజెక్ట్ వర్కవుట్ కాలేదు. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో ఆసక్తికర వార్త నెట్టింట రౌండప్ చేస్తూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. అమీర్ ఖాన్ మరో దర్శకుడితో సూపర్ హీరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడట. అమీర్ ఖాన్ ప్రస్తుతం పాపులర్ ప్రొడ్యూసర్ సాజిత్ నడియావాలాతో చర్చలు కొనసాగిస్తున్నాడని బాలీవుడ్ హంగామా కథనంలో రాసుకొచ్చింది. పా, చుప్, ప్యాడ్‌మ్యాన్ లాంటి సినిమాలు తెరకెక్కించిన ఆర్ బాల్కీ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోతున్నాడు. ప్రాథమిక దశలో ఉన్న ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ చురుకుగా కొనసాగుతుందని ఇన్‌సైడ్ టాక్. ఒక్కసారి ఫైనల్ స్క్రిప్ట్ రెడీ అయితే అమీర్ ఖాన్ అధికారికంగా సైన్ చేయనున్నాడని టాక్ నడుస్తోంది. ఇదే నిజమైతే అభిమానులకు పండగే అన్నమాట. ప్రస్తుతం అమీర్ ఖాన్ ఝుశ్రీన్ఝుఝుతీఝు సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. 1952 ఇండియా–పాకిస్థాన్ టెస్ట్ సిరీస్ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా రాబోతుంది. అశుతోష్ గోవారికర్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరలో సెట్స్‌పైకి వెళ్లనుంది.

# పొతంశెట్టిపల్లి గ్రామంలో విషాద ఛాయా పిడుసు రావడంతో శ్రీనివాస్ మృతి

**- వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన**

**- కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు సంతోష్ రావు**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన డాకలి నర్సింలు కొడుకు డాకలి శ్రీనివాస్ ఆదివారం నాడు పిడుసు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు ఈ విషయాన్ని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగ అధ్యక్షులు కొమ్ముల సురేష్ ఈ విషాద ఛాయను కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు సంతోష్ రావు కు తెలపడంతో వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి ఆర్థిక అందజేసిన కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగ అధ్యక్షులు కొమ్ముల సురేష్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు .

# అనురాధ అంత్యక్రియల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్‌రెడ్డి.

**- కుటుంబ సభ్యులకు పరామర్శ.. మనోధైర్యం..**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) పాపన్నపేట మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్‌గౌడ్ సతీమణి అన్నం.అనురాధ హైదరాబాద్ కొంపల్లిలో మృతి చెందడంతో మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.మృతదేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ అంతిమయాత్రలో మాజీ జెడ్పీటీసీ, సీనియర్ నాయకులు మినుపూర్ బాలగౌడ్, ఏడుపాయల మాజీ చైర్మన్ లు పట్లోళ్ల. విష్ణువర్ధన్‌రెడ్డి, సాతేల్లి. బాలగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచులు గురుమూర్తిగౌడ్,లింగారెడ్డి, తాజా సర్పంచ్ సాయిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బాబాగౌడ్, అంతోని, అనిల్‌రెడ్డి,దుర్గయ్య, శ్రీనివాస్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలి

**- జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు**

**- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు.వినాయక చవితి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుశాఖ సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ పోలీసుశాఖకు సహకరించాలని కోరారు.మండపాల రిజిస్ట్రేషన్ తప్పనిసరిమెదక్ జిల్లాలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగా పోలీసుశాఖకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్: https://policeportal.tspolice.gov.in ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే సమయంలో దరఖాస్తుదారుని వివరాలు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, సంబంధిత పోలీస్‌స్టేషన్, విగ్రహం ఎత్తు, మండపం వివరాలు, కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు, విగ్రహ ప్రతిష్ఠాపన తేదీ, నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం, నిమజ్జనానికి వినియోగించే వాహనం, వాలంటీర్ల వివరాలు తదితర సమాచారాన్ని పూర్తిగా నమోదు చేయాలని సూచించారు.ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదురైతే సమీప పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.మండపాల నిర్వాహకులు పాటించాల్సిన సూచనలుపర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలి.ట్రాఫిక్‌కు, ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలానికి సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలి.విద్యుత్ కనెక్షన్‌ను విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలి. షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ వైర్లను వినియోగించాలి.మండపం వద్ద కమిటీ సభ్యులు, నిర్వాహకులు, బాధ్యత వహించే వ్యక్తుల పేర్లు, ఫోన్ నంబర్లతో కూడిన వివరాలను ప్రదర్శించాలి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు ఏర్పాటు చేసి, తగిన సంఖ్యలో వాలంటీర్లను నియమించాలి.మండపాల వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. తనిఖీలకు వచ్చే పోలీసు అధికారులు అందులో వివరాలు నమోదు చేసి సంతకం చేస్తారు.మండపాల వద్ద 24 గంటలు కనీసం ముగ్గురు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా, ముఖ్యంగా రాత్రివేళ కనీసం ఒకరు మేల్కొని ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి. మండపాల షెడ్లు, విద్యుత్ వైరింగ్ తదితర ఏర్పాట్లలో నాణ్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.అధిక శబ్దంతో కూడిన డీజేలు, లౌడ్‌స్పీకర్లకు అనుమతి లేదు. ప్రజలకు, వృద్ధులకు, చిన్నారులకు, విద్యార్థులకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యానికి పాల్పడరాదు. ఉత్సవాల సందర్భంగా యువత క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు మెదక్ జిల్లా పోలీసుశాఖ 24 గంటలు అప్రమత్తంగా, అందుబాటులో ఉంటుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# తిరుమలలో వైభవంగా వరాహ జయంతి

**- శాస్త్రోక్తంగా శ్రీ భూ వరాహస్వామివారికి విశేష అభిషేకం**



తిరుమల(ప్రశ్న న్యూస్) ఆదివరాహక్షేత్రమైన తిరుమలలో శ్రీ భూ వరాహస్వామివారి జయంతి వేడుకలు ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ భూ వరాహస్వామివారి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు.వేడుకల్లో భాగంగా తొలుత కలశస్థాపన, కలశపూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. అనంతరం వేదమంత్రాల నడుమ శ్రీ భూ వరాహస్వామివారి మూలవర్లకు విశేష అభిషేకం చేశారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వరాహ జయంతిని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శాస్త్రోక్త విధానంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బిజినెస్ ఎక్స్‌పోను సందర్శించిన హోం మంత్రి అనిత

**- వివిధ స్టాళ్లను పరిశీలించిన మంత్రి, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి**




**విశాఖపట్నం(ప్రశ్న న్యూస్)** ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని గదిరాజు ప్యాలెస్‌లో నిర్వహిస్తున్న బిజినెస్ ఎక్స్‌పో--2026ను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం సందర్శించారు. ఎక్స్‌పో నిర్వహణలో భాగంగా మూడో రోజు వివిధ స్టాళ్లను ఆమె పరిశీలించారు.ఎక్స్‌పోకు వచ్చిన హోం మంత్రికి ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వివిధ స్టాళ్లను ఆమెకు చూపించి ఆయా సంస్థలు ప్రదర్శిస్తున్న ఉత్పత్తులు, అందిస్తున్న సేవల వివరాలను నిర్వాహకులు వివరించారు. మంత్రి ఆసక్తిగా స్టాళ్లను పరిశీలించి పారిశ్రామికవేత్తలతో మాట్లాడారు.మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహంవ్యాపార, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి బిజినెస్ ఎక్స్‌పోలు దోహదపడతాయని అనిత పేర్కొన్నారు. వివిధ సంస్థలు ఒకే వేదికపై తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శించడం ద్వారా వ్యాపార అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.బిజినెస్ ఎక్స్‌పోలో వివిధ రంగాలకు చెందిన వ్యాపార, పారిశ్రామిక సంస్థలు పాల్గొని తమ ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తున్నాయి.కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులు, ఎక్స్‌పో నిర్వాహకులు, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై దసరా ఏర్పాట్లకు శ్రీకారం

**- క్యూలైన్ల నిర్మాణ పనులు ప్రారంభం.. గణపతి పూజతో అంకురార్పణ**



**విజయవాడ(ప్రశ్న న్యూస్)** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో జరగనున్న శ్రీ పరాభవ నామ సంవత్సర దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు--2026 ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. భక్తుల క్యూలైన్ల నిర్మాణ పనులను ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా ప్రారంభించారు.దసరా మహోత్సవాల సందర్భంగా ఏటా క్యూలైన్ల నిర్మాణ పనులను వన్‌టౌన్ వినాయకుడి ఆలయం వద్ద విఘ్నేశ్వర పూజతో ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆలయ వైదిక కమిటీ నిర్ణయించిన శుభ ముహూర్తంలో ఉదయం 7.30 గంటలకు పనులకు అంకురార్పణ చేశారు.

**గణపతి పూజతో..** కెనాల్ రోడ్డులోని వినాయకుడి ఆలయ ప్రాంగణం, ఘాట్ రోడ్డు ప్రారంభ ప్రాంతంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పండితులు గణపతి పూజ, ఇతర వైదిక క్రతువులు నిర్వహించారు. ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి క్యూలైన్ల నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. దసరా ఉత్సవాలు నిర్విఘ్నంగా, విజయవంతంగా సాగాలని గణనాథుడిని ప్రార్థించారు.

**భక్తులకు ఇబ్బందులు లేకుండా..** ఈవో శీనా నాయక్ మాట్లాడుతూ దసరా నవరాత్రులకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. క్యూలైన్లు, బారికేడ్లు, చలువ పందిళ్లు, తాగునీటి సదుపాయాలు తదితర పనులను నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. దేవాదాయశాఖ ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు పనులు వేగవంతం చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఆలయ ఈఈ ఎల్.రమాదేవి, డీఈఈ అశోక్‌కుమార్, రవీంద్ర, ఏఈఈ మస్తాన్ తదితర ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడినే పూజిద్దాం

**- పర్యావరణ పరిరక్షణతో వినాయక చవితి జరుపుకోవాలి: పవన్ కల్యాణ్**



అమరావతి(ప్రశ్న న్యూస్) వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.విఘ్నాలను తొలగించి శుభాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడిని సంప్రదాయబద్ధంగా పూజించాలని సూచించారు. మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని పిలుపునిచ్చారు. ప్రకృతిని దైవస్వరూపంగా భావించడం, నదులు, వృక్షాలు, పర్వతాలు, జీవరాశులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని పేర్కొన్నారు.వినాయకుడి పూజలో ఉపయోగించే పత్రి, పుష్పాలు వృక్ష సంపదతో, ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటుతున్నాయని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించని విధంగా పండుగ వేడుకలను నిర్వహించుకోవాలని కోరారు.విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

# ఏనుగుల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

**- గుచ్చిమి సంరక్షణ కేంద్రంలో గ్రీన్ కమిటీ :చైర్మన్ నాగబాబు**



**సీతానగరం(ప్రశ్న న్యూస్)** ఏనుగుల సంరక్షణతోపాటు మానవ--వన్యప్రాణి ఘర్షణల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ నాగబాబు అధికారులను ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని గుచ్చిమి ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని ఆయన ఆదివారం సందర్శించారు.గుచ్చిమి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో రావి, వేప మొక్కలను నాటారు. అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాలను గుర్తించి విస్తృతంగా మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. పచ్చదనం పెంపుతో పాటు అటవీ పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

**ఏనుగుల కదలికలపై ఆరా** అనంతరం ఏనుగుల సంరక్షణ కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాగబాబు సమీక్షించారు. అడవి ఏనుగుల సంచారాన్ని క్షేత్రస్థాయిలో ఎలా పర్యవేక్షిస్తున్నారనే విషయాన్ని ఏనుగుల ట్రాకర్లను అడిగి తెలుసుకున్నారు.ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో నెలకొన్న భౌగోళిక పరిస్థితులు, వాటి కదలికలను పర్యవేక్షించడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అటవీ అధికారులు మ్యాప్ ద్వారా వివరించారు. మానవ--వన్యప్రాణి ఘర్షణలను తగ్గించేందుకు చేపడుతున్న ముందస్తు చర్యలపై పార్వతీపురం డీఎఫ్ఓ ఎస్.వెంకటేష్, ఎఫ్ఆర్ఓ తదితరులు వివరించారు.

ఏనుగుల సంరక్షణతోపాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అటవీశాఖ అధికారులు, సిబ్బంది చేస్తున్న క్షేత్రస్థాయి కృషిని నాగబాబు అభినందించారు.

**కుంకీ ఏనుగులకు చెరకు, బెల్లం** సంరక్షణ కేంద్రంలోని జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగులను నాగబాబు పరిశీలించారు. వాటి ఆరోగ్యం, సంరక్షణ, ఆహార విధానంపై మావటిలు, పశువైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాగి, స్వీట్ కార్న్, చెరకు, బెల్లం తదితర ఆహారాన్ని ఏనుగులకు స్వయంగా తినిపించారు.కార్యక్రమంలో అటవీశాఖ సలహాదారు పి.మల్లికార్జునరావు, ఏపీసీసీఎఫ్ రాహుల్ పాండే, సీసీఎఫ్ బి.ఎన్.ఎన్.మూర్తి, విశాఖపట్నం సర్కిల్ సీసీఎఫ్ ఐ.కె.వి.రాజు, పార్వతీపురం మన్యం డీఎఫ్ఓ ఎస్.వెంకటేష్, విజయనగరం డీఎఫ్ఓ సోమసుందరం తదితరులు పాల్గొన్నారు.

# దర్శికి చేరిన సాగర్ జలాలు

**- తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని డాక్టర్ లక్ష్మి సూచన**



**దర్శి(ప్రశ్న న్యూస్)** తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో దర్శి నియోజకవర్గ తాగునీటి అవసరాలకు సాగర్ జలాలు చేరాయి. ఆదివారం సాయంత్రం నియోజకవర్గంలోని రాజానగరం, మోదేపల్లి మేజర్ కాలువల్లోకి సాగర్ జలాలు ప్రవేశించాయి. దీంతో తాగునీటి అవసరాల కోసం ఆర్‌డబ్ల్యూఎస్ ట్యాంకులను నింపుకునేందుకు అవకాశం ఏర్పడింది.దర్శి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చేసిన ప్రయత్నాల ఫలితంగానే సాగర్ జలాలు విడుదలయ్యాయని పార్టీ వర్గాలు తెలిపాయి. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ రాజబాబు, ఎన్ఎస్‌పీ అధికారులతో ఆమె పలుమార్లు సంప్రదింపులు జరిపినట్లు పేర్కొన్నారు.

**వర్షాభావంతో తాగునీటి ఇబ్బందులు** ఎల్నీనో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొని తాగునీటి సమస్యలు ఎదురవుతున్న తరుణంలో సాగర్ జలాలు అందుబాటులోకి రావడం శుభపరిణామమని డాక్టర్ లక్ష్మి పేర్కొన్నారు. విడుదలైన నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించుకునేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ట్యాంకులను నింపుకోవాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా ప్రజలు, అధికారులు సమన్వయంతో సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మామిడి తోటల్లో రేషన్ బియ్యం దాచుడు

**- కీసరలో రెవెన్యూ అధికారుల మెరుపుదాడి..28 క్వింటాళ్లు స్వాధీనం**



కంచికచర్ల(ప్రశ్న న్యూస్) ప్రజలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసిన ఘటన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర గ్రామంలో వెలుగుచూసింది. గ్రామ పరిధిలోని మామిడి తోటల్లో అక్రమంగా దాచిన 28 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు మెరుపుదాడి చేసి స్వాధీనం చేసుకున్నారు.అధికారుల కథనం ప్రకారం.. కీసర గ్రామంలోని మామిడి తోటల్లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం అందడంతో రెవెన్యూ సిబ్బంది దాడులు నిర్వహించారు. తనిఖీల్లో పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం బయటపడింది. దీంతో 28 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

### తోటల్లో దాచేసి..

రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు షేక్ ఖాజా రెహముద్దీన్ అనే వ్యక్తిపై రెవెన్యూ అధికారుల విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని కీసర గ్రామంలోని రేషన్ దుకాణానికి అప్పగించారు.అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# ఫ్యూచర్ సిటీ వర్సెస్ ఫార్మా సిటీ

## - రేవంత్ డ్రీమ్ ప్రాజెక్టుపై కేటీఆర్ కౌంటర్ ఎటాక్ వ్యూహమా.?






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు ఇప్పుడు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య తీవ్రస్థాయి రాజకీయ సమరానికి వేదికగా మారింది. అంతర్జాతీయ వేదికలపై, అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఫ్యూచర్ సిటీని మణిహారంగా మార్చేందుకు రేవంత్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఫ్యూచర్ సిటీకి అసలు భవిష్యత్తే లేదు, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఈ ప్రాజెక్టును రద్దు చేస్తాం, ఎవరూ పెట్టుబడులు పెట్టవద్దు అని ఓపెన్ వార్నింగ్ ఇవ్వడం రాష్ట్ర పారిశ్రామిక, రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలాన్ని రేపుతోంది.

### ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు వద్దంటున్న కేటీఆర్

కేటీఆర్ విసురుతున్న ప్రధాన అస్త్రం వెనుక చట్టపరమైన సవాలు ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముచ్చర్ల ప్రాంతంలో దాదాపు 14,000 ఎకరాల భూమిని హైదరాబాద్ ఫార్మా సిటీ కోసం రైతులకు పరిహారమిచ్చి సేకరించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఒక నిర్దిష్ట ప్రభుత్వ లేదా పబ్లిక్ ప్రయోజనం కోసం సేకరించిన భూమిని, ఆ ప్రయోజనానికి వాడకుండా రియల్ ఎస్టేట్ రంగానికి లేదా ఇతర వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా చెల్లదు. ఫార్మా సిటీని రద్దు చేసి, అదే భూమిలో సీఎం తన కుటుంబ సభ్యులు, అస్మదీయుల లబ్ధి కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అనేది కేటీఆర్ చేస్తున్న ప్రధాన ఆరోపణ.

### ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములు

చట్టపరమైన పాయింట్లు పక్కనబెడితే, పారిశ్రామికంగా కేటీఆర్ వ్యాఖ్యల్లో నిపుణులు కూడా కొన్ని హెచ్చరికలను గమనిస్తున్నారు. ఏదేని ఒక ప్రాజెక్టుపై కోర్టుల్లో చిక్కుముళ్ళు పడినా, భూసేకరణ చెల్లదని రైతులు కోర్టును ఆశ్రయించినా ఆ పెట్టుబడుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. ఇటీవల కేటీఆర్ తుక్కుగూడ, రావిర్యాల పరిసరాల్లో పర్యటించి, టెస్సెరాక్ట్ అడ్వాన్స్ సిస్టమ్స్ వంటి సంస్థలకు తక్కువ ధరకు భూకేటాయింపులు జరిగాయని ఆరోపిస్తూ నేరుగా భూములను సందర్శించడం ద్వారా ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తించే ప్రయత్నం చేశారు. ఏ బహుళజాతి కంపెనీ అయినా స్థిరమైన విధానాలు, న్యాయపరమైన చిక్కులు లేని భూములనే కోరుకుంటుంది తప్ప, రేపు ప్రభుత్వం మారితే రద్దయ్యే ప్రాజెక్టుల్లో రూ. వందల కోట్లు పెట్టడానికి సాహసించవు.

### ఫ్యూచర్ సిటీని డ్రీమ్ ప్రాజెక్టుగా చూస్తున్న రేవంత్

రేవంత్ రెడ్డి వైపు నుంచి చూస్తే హైదరాబాద్ ప్రతిష్టను ఏఐ, గ్రీన్ ఎనర్జీ, స్కిల్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ వంటి గ్లోబల్ ట్రెండ్స్‌కు అనుగుణంగా రీబ్రాండ్ చేయాలనేది ఆయన వ్యూహం. ప్రదూషక ఫార్మా రంగాన్ని హైదరాబాద్ సమీపంలో కాకుండా ఔటర్ రింగ్ రోడ్డుకు అవతల క్లస్టర్లుగా విస్తరించి, ఈ విలువైన భూమిలో క్లీన్-టెక్, డిఫెన్స్, ఐటీ ఆధారిత ఫ్యూచర్ సిటీని నిర్మించడం ద్వారా నగర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. అభివృద్ధిని చూసి తట్టుకోలేక కేటీఆర్ ప్రతికూల ప్రచారం చేస్తున్నారు అని సీఎం వర్గాలు తిప్పికొడుతున్నాయి.

### తెలంగాణ పారిశ్రామికి రంగానికి నష్టమేనా.?

ఈ పొలిటికల్ వార్‌లో ప్రధాన నష్టం జరిగేది తెలంగాణ పారిశ్రామిక వాతావరణానికే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఏపీలో అమరావతి ప్రాజెక్టు విషయంలోనూ ఇలాగే ప్రభుత్వం మారినప్పుడు విధానాలు మారిపోవడం వల్ల అక్కడి ప్రాజెక్టులు నిలిచిపోయి తీవ్ర ఆర్థిక నష్టం జరిగింది. ఇప్పుడు తెలంగాణలో కూడా మా ప్రభుత్వం వస్తే ఈ ఒప్పందాలను రద్దు చేస్తాం అని ప్రతిపక్షం బహిరంగంగా ప్రకటిస్తే, అది నూతన పెట్టుబడిదారుల్లో అనిశ్చితిని, అభద్రతాభావాన్ని పెంచుతుంది. రేవంత్ రెడ్డి కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ఫార్మా సిటీ భూములను ఫ్యూచర్ సిటీకి మళ్లించడంలో ఉన్న న్యాయపరమైన అడ్డంకులను చట్టబద్ధంగా తొలగించుకోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు, రాజకీయ విభేదాలు ఏవైనా ఉన్నప్పటికీ, రాష్ట్ర భవిష్యత్తు మరియు యువత ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన 'హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్'ను దెబ్బతీసేలా నేరుగా పెట్టుబడిదారులను బెదిరించే స్థాయి వ్యాఖ్యలు చేయడం కేటీఆర్ చేసిన వ్యూహాత్మక పొరపాటనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ రాజకీయ యుద్ధం తెలంగాణ శ్రేయస్సుకు, పెట్టుబడుల ప్రవాహానికి ఆటంకం కాకూడదని సమాజం ఆశిస్తోంది.

# తిరుమలకు రోజుకు 15,000 వాహనాలేనా?

## - క్లారిటీ ఇచ్చిన టీటీడీ




**తిరుమల (ప్రశ్న న్యూస్)** బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల ప్రైవేట్ వాహనాలపై ఆంక్షలు విధిస్తున్నట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తీవ్రంగా ఖండించింది. ఈ వార్తలు పూర్తిగా అవాస్తవమని, భక్తులు ఇలాంటి నిరాధారమైన వదంతులను నమ్మవద్దని స్పష్టం చేసింది. కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా, "తిరుమలకు రోజుకు కేవలం 15,000 ప్రైవేట్ వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఆ సంఖ్య దాటిన తర్వాత వచ్చే వాహనాలను అలిపిరి చెక్‌పాయింట్ వద్దే నిలిపివేస్తారు" అంటూ వార్తలు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ ప్రచారం భక్తుల్లో తీవ్ర గందరగోళానికి, ఆందోళనకు కారణమైంది. ఈ నేపథ్యంలో టీటీడీ స్పందిస్తూ ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తిరుమలకు వచ్చే ప్రైవేట్ వాహనాల సంఖ్యపై ఎలాంటి పరిమితులు విధించే నిర్ణయం తీసుకోలేదని తేల్చిచెప్పింది. ప్రస్తుతం వాహనాల రాకపోకలపై ఎటువంటి కొత్త ఆంక్షలు అమలులో లేవని పునరుద్ఘాటించింది. టీటీడీకి సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలను, అధికారిక సమాచారాన్ని కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్, శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ) ద్వారా మాత్రమే వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. వాస్తవాలు నిర్ధారించుకోకుండా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసి భక్తులను అయోమయానికి గురిచేయడం సరికాదని హితవు పలికారు. టీటీడీ పేరుతో ఇలాంటి అసత్య ప్రచారాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భూవివాదం.. దశాబ్దాలుగా పోరాటం

## - చివరిగా మోదీని కలిసిన స్కూల్ ఫ్రెండ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధాని నరేంద్ర మోదీని ఆయన స్కూల్‌మేట్ అస్గరలీ వోహ్రా గతవారం కలిశారు. 81 ఏళ్ల వయసున్న ఆయన గుజరాత్‌లోని వాద్‌నగర్‌లోని బీఎన్ స్కూల్‌లో ప్రధాని మోదీతో కలిసి పాఠశాల విద్యను అభ్యసించారు. ఆయన ఈ వయసులో ప్రధాని మోదీని కలవడానికి ఓ కారణం ఉంది. ఆక్రమణకు గురైన తన భూమి విషయంలో దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్న వోహ్రా న్యాయం కోరుతూ, సీబీఐ విచారణ జరపాలని అభ్యర్థిస్తూ తన బాల్యమిత్రుణ్ని ఆశ్రయించారు. మోదీ, వోహ్రా భేటీకి సంబంధించిన ఫొటోలు, ప్రెస్ నోట్‌ను గుజరాత్ రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ రిలీజ్ చేశారు. తన స్నేహితుడికి మోదీ న్యాయం చేస్తారనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలోని భయందర్ ఈస్ట్ ప్రాంతంలోని నవ్‌ఘర్ ప్రాంతంలో 2810 చదరపు మీటర్ల స్థలాన్ని వోహ్రా కొనుగోలు చేశారు. 1989లో రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ద్వారా ఈ స్థలాన్ని ఆయన కొనుగోలు చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ప్రాంతంలో ఉన్న ఈ స్థలాన్ని బీజేపీ ఎమ్మెల్యే నరేంద్ర మెహతాకు సంబంధించిన స్వయమ్ బిల్డర్స్, సెవెన్ ఎలెవన్ కన్‌స్ట్రక్షన్స్ 2011లో ఆక్రమించాయని వోహ్రా ఆరోపిస్తున్నారు. ఆస్తికి సంబంధించిన ఫోర్జరీ పత్రాలు సృష్టించి, అసలు యజమానికి తెలియకుండా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారని వోహ్రా ఆరోపిస్తున్నారు. ఈ భూమిని రెండు భాగాలుగా చేసి.. స్వయం బిల్డర్స్, సెవెన్ ఎలెవన్ కన్‌స్ట్రక్షన్స్ పేరిట స్వాధీనంలో ఉంచుకున్నారని ఆయన తెలిపారు. ఈ విషయమై 2015లో ఎఫ్ఐఆర్ నమోదైంది. అప్పటి నుంచి న్యాయ కోసం తాను రెవెన్యూ విభాగం, మున్సిపల్ అధికారులు, పోలీసుల చుట్టూ తిరుగుతున్నానని ఆయన వాపోయారు. తాజాగా ప్రధాని మోదీని వోహ్రా కలవడంతో.. మున్సిపల్ యంత్రాంగం ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంది. సెప్టెంబర్ 16న విచారణను షెడ్యూల్ చేయడంతోపాటు ఆ రోజు విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని సెవెన్ ఎలెవన్ కన్‌స్ట్రక్షన్స్, స్వయం బిల్డర్స్‌ను ఆదేశించింది. ఈ విషయమై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఆక్రమణకు గురైన భూమిని తిరిగిపొందడానికి దశాబ్దాల తరబడి న్యాయపోరాటం చేయాల్సి రావడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు. వోహ్రాకు ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి బాల్యమిత్రుడు కాబట్టి సరిపోయింది. మరి ఇతరుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నిస్తున్నారు.

# ఇండోనేషియాలో ఘోర నౌకా ప్రమాదం

## - 130 మంది గల్లంతు, ఆరుగురు మృతి




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఇండోనేషియాలో ఘోర నౌకా ప్రమాదం జరిగింది. 213 మంది ప్రయాణికులు, 30 మంది సిబ్బందితో కలిపి మొత్తం 243 మందితో ప్రయాణిస్తున్న 'వర్గో ట్రాన్స్‌పోర్ట్ 8' అనే నౌక జావా సముద్రంలో మునిగిపోయింది. ఈ పెను విషాదంలో ఇప్పటివరకు 107 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడగా, ఆరుగురి మృతదేహాలను వెలికితీశాయి. మరో 130 మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. వారి కోసం సముద్రంలో గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే, తూర్పు జావాలోని సురబయ నుంచి శనివారం బయలుదేరిన ఈ నౌక, దక్షిణ కాలిమంటన్‌లోని బంజర్‌మాసిన్‌కు వెళుతోంది. ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో కెప్టెన్ నుంచి అధికారులకు చివరి సందేశం అందింది. సముద్రంలో దాదాపు 3 మీటర్ల ఎత్తున అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయని, దీంతో నౌక ఒకవైపునకు ఒరిగిపోతోందని ఆయన తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపటికే నౌకతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. బంజర్‌మాసిన్ రేవుకు సుమారు 148 కిలోమీటర్ల దూరంలో ఈ దుర్ఘటన జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. నౌకాదళానికి చెందిన నౌకతో సహా నాలుగు నౌకలు, ఒక హెలికాప్టర్, సమీపంలోని టగ్‌బోట్ల సహాయంతో గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. కాపాడిన వారిని సమీపంలోని తూర్పు జావా పోర్టుకు తరలిస్తున్నారు. మరోవైపు, బంజర్‌మాసిన్‌లోని త్రిశక్తి పోర్టు వద్ద గల్లంతైన వారి బంధువులు వందలాదిగా గుమిగూడారు. ప్రయాణికుల జాబితాలను చూస్తూ తమ వారి క్షేమ సమాచారం కోసం తీవ్ర ఆవేదనతో ఎదురుచూస్తున్నారు. వేలాది ద్వీపాలతో కూడిన ఇండోనేషియాలో రవాణాకు ఫెర్రీలపైనే ఎక్కువగా ఆధారపడతారు. అయితే, భద్రతా లోపాల కారణంగా ఇక్కడ తరచూ ఇలాంటి సముద్ర ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. అంతేకాకుండా, అధికారిక రికార్డుల్లో ఉన్న ప్రయాణికుల సంఖ్యకు, వాస్తవంగా నౌకలో ఉన్నవారి సంఖ్యకు తేడా ఉండటం ఇక్కడ సర్వసాధారణమని, దీంతో గల్లంతైన వారి కచ్చితమైన సంఖ్యను నిర్ధారించడం కష్టంగా మారిందని అధికారులు పేర్కొంటున్నారు.

# జగిత్యాల జిల్లాలో రోగిని తీసుకొస్తే నీకింత.. నాకింత

## - కమీషన్ ఏజెంట్ల నిర్వాకంపై ఆరోపణలు

**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లాలో వైద్య సేవల పేరుతో కమీషన్ల దందా జోరుగా సాగుతోందన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. రోగులను తీసుకువచ్చే కమీషన్ ఏజెంట్లకు రోగులు చెల్లించే ఫీజులో భారీగా వాటా ఇస్తున్నారనీ అందుకోసమే ఆర్ఎంపీ డాక్టర్లు ఎలాంటి సమస్యలు లేకున్నా అనుమానం పేరుతో ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

### 30 నుంచి 50 శాతం వరకు.?

రోగిని ఆసుపత్రి లేదా వైద్యుడి వద్దకు తీసుకువచ్చినందుకు ఫీజులో 30 నుంచి 50 శాతం వరకు కమీషన్ చెల్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం నిజమైతే రోగులపై పడే ఆర్థిక భారాన్ని ఎవరు భరించాలన్న ప్రశ్న తలెత్తుతోంది. కావాలని రోగులను ఆసుపత్రులకు ఇతర వైద్యుల వద్దకు కేవలం కమిషన్ కోసమే పంపించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

### వైద్యుడితో ఏజెంట్ల మంతనాలు

జగిత్యాల జిల్లాలోని జంబిగద్దె ప్రాంతంలోని ఓ వైద్యుడి తీరుపై ప్రజలు, ప్రజా సంఘాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. కమీషన్ ఏజెంట్లతో సమావేశాలు, సన్మానాలు, సరదా కార్యక్రమాలు, సంబరాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోగి ప్రయోజనాల కంటే కమీషన్ వ్యవహారాలకే ప్రాధాన్యం ఇస్తున్నారా.? అనే చర్చ జరుగుతోంది. దీనిపై జిల్లా వైద్య అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేయించారని కమిషన్ ఏజెంట్లు ప్రజలకు దీని రోగాలు అంటగట్టడంతో పాటు కమిషన్ కోసం రోగాన్ని అధికంగా చూపించడం జరుగుతుందన్న విమర్శర వినిపిస్తున్నాయి.

### నిబంధనలకు తూట్లు.?

వైద్య రంగంలో నైతిక ప్రమాణాలు, పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉన్నప్పటికీ కమీషన్ల ఆరోపణలు రావడం ఆందోళనకరమని ప్రజా సంఘాలు పేర్కొంటున్నాయి. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం జిల్లాలో ఎంతవరకు అమలవుతున్నాయో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

### క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం, 2010 అంటే

ఆసుపత్రులు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, నర్సింగ్ హోమ్‌లు వంటి వైద్య సంస్థల నమోదు, ప్రమాణాలు, నాణ్యత, నియంత్రణ కోసం రూపొందించిన చట్టం.

### క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రధాన లక్ష్యాలు:

వైద్య సంస్థలు అందించే సౌకర్యాలు, వైద్య సేవలలో కనీస ప్రమాణాలను ఏర్పాటు చేయడం.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 47 ప్రకారం ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం. పారదర్శకత: వైద్య సేవల రేట్లు, నాణ్యతలో పారదర్శకతను తీసుకొని రావడం.




### పేద రోగులే లక్ష్యమా.?

గ్రామాలలో నగరాలలో ఆసుపత్రులు అంటేనే ప్రజల దోపిడీకి కేంద్రాలుగా మారాయి అన్న విమర్శల మధ్య ఇప్పటికే వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై కమీషన్ వ్యవస్థ అదనపు భారం మోపుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగి అవసరానికి తగిన వైద్యం అందుతున్నదా.? లేక కమీషన్ వచ్చే చోటుకే రోగులను పంపిస్తున్నారా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చాలావరకు కమిషన్ కోసమే రోగులను ఇతర ఆసుపత్రులకు తరలిస్తున్నారని ఎక్కువ కమిషన్ ఏ ఆసుపత్రి ఇస్తే అక్కడికి పంపించడం జరుగుతుందన్న విమర్శలు ఉన్నాయి.

### అధికారుల విచారణకు డిమాండ్

కమీషన్లపై వస్తున్న ఆరోపణలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి. జగిత్యాలలో ఇటీవల ఇలాంటి వ్యవహారాలు అంతర్గతంగా చర్చకు దారితీస్తున్నాయి. దానితోపాటు కొంతమంది కమిషన్ ఏజెంట్లు ప్రైవేటు ఆసుపత్రులకు పంపించిన రోగులు తమను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని దానితోపాటు అధిక మొత్తంలో బిల్లులు తీసుకోవడం జరుగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి దీనిపై జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో విచారణ చేయించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వైద్యం సేవగా ఉండాలి, కమీషన్ వ్యాపారంగా మారకూడదు అని ప్రజలు పేర్కొంటున్నారు.

# సారీ చెప్పి ఉంటే కొండా సురేఖ పదవి నిలిచేది

## - తొలిసారి స్పందించిన కొండా మురళి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన తర్వాత ఆమె భర్త, కాంగ్రెస్ సీనియర్ నేత కొండా మురళి తొలిసారిగా స్పందించారు. వరంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాము పార్టీ మారుతున్నామంటూ వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. పదవి కోసం ఆత్మగౌరవాన్ని వదులుకోబోమని, కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. "ఒక్కసారి సారీ చెబితే చాలని నాయకులు సురేఖతో అన్నారు. కానీ, పదవి ఉంటే ఉండనీ, పోతే పోనీ, క్షమాపణ మాత్రం చెప్పనని సురేఖ కరాఖండిగా చెప్పింది" అని మురళి ఆనాటి పరిణామాలను వివరించారు. పదవులు ఈరోజు వచ్చి రేపు పోతాయని, కానీ కృతజ్ఞత తమ రక్తంలో, కుటుంబంలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, తమ విధేయత కాంగ్రెస్ పార్టీకేనని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వల్లే సురేఖకు ఎమ్మెల్యేగా గెలిచే అవకాశం వచ్చిందని, ఆయన్ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని కొండా మురళి ప్రకటించారు. "వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకు మేమే టికెట్లు ఇస్తాం" అంటూ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ వంటి నేతలు కూడా ఎన్నో పోరాటాలు చేసి పైకి వచ్చారని గుర్తుచేశారు. త్వరలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో చురుగ్గా పాల్గొంటామని తెలిపారు. ఈ సందర్భంగా కొండా మురళి భావోద్వేగానికి గురయ్యారు. "నా శరీరంలో నాలుగు బుల్లెట్లు ఉన్నాయి, అయినా ఇంకా బతికే ఉన్నాను" అని అన్నారు. తానూ, సురేఖ ఒకే మాటపై ఉంటామని, అయితే తమ కుమార్తె రాజకీయ భవిష్యత్తు ఆమె ఇష్టమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో కొండా దంపతులు కాంగ్రెస్‌లోనే కొనసాగుతారని స్పష్టత వచ్చినట్లయింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588